# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 14 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 221 | పేజీలు 09 | వెల : 6/-


## కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింతపై

# తెలంగాణ అసెంబ్లీ తీర్మానం

- తీర్మానాన్ని ప్రవేశపెట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి
- అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం



హైదరాబాద్, ఫిబ్రవరి 13 : తెలంగాణ ప్రభుత్వం విధించిన షరతులను అంగీకరిస్తేనే ఉమ్మడి ప్రాజెక్టులను కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి)కి అప్పగించాలని, షరతులను అంగీకరించకపోతే అప్పగించేది లేదని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. పరీవాహక ప్రాంతం, కరువు పీడిత ప్రాంతం, బేసిన్ జనాభా, సాగు చేయదగిన ప్రాంతం ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటి కేటాయింపులు చేయాలి చేయాలని, కృష్ణా వాటర్ డిస్‌పూట్ ట్రిబ్యునల్ (కెడబ్ల్యుడిటి) ప్రకారం ప్రాధాన్యతపై మొదట బేసిన్ అవసరాలు తీర్చాలని, సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) నిబంధనల ప్రకారం శ్రీశైలం నుంచి జలాలను వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని, కృష్ణా బేసిన్ బయట ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని తరలించరాదని మిగతా 9లో..

## మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్టులో

# సంచలన విషయాలు!!

- అంచనా 2వేల 472కోట్లు..
- ఖర్చు 4వేల 321కోట్లు
- 133.67 శాతం అంచనాలు పెంచిన గత ప్రభుత్వం



హైదరాబాద్,ఫిబ్రవరి13 : మేడిగడ్డ బ్యారేజ్‌కు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణ సర్కార్ విజిలెన్స్ విచారణ చేపట్టడంతో అనేక అక్రమాలు బయటపడ్డాయి. కేసీఆర్ సర్కార్ భారీగా అంచనాలను పెంచేసినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు మొదట అంచనా రూ. 2 వేల 472 కోట్లు. ఏకంగా 133.67 శాతం అంచనాలు గత ప్రభుత్వం పెంచేసింది. 4 వేల 321 కోట్లు ఖర్చు చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాలను ఆధారాలతో సహా విజిలెన్స్ బయటపెట్టింది.డ్యామ్ కుంగిపోవడానికి గల అనేక కారణాలు, అనుమానాలను తెరపైకి తీసుకొచ్చింది విజిలెన్స్. డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్ పైల్స్‌ను తొలగించలేదు. అందువల్లే పియర్స్ కుంగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. నదీ సహజ ప్రవాహంపై కాఫర్ డ్యామ్ ప్రభావం పడిందని తేల్చింది. డిజైన్‌లో ఉన్నట్లుగా కటాఫ్ వాల్స్‌కు, రాఫ్ట్ వాల్స్‌కు మధ్య నిర్మాణం జరగలేదని విజిలెన్స్ విచారణలో తేలింది. అసలు నిర్మాణమే పూర్తి కాకపోయినా 2019న సెప్టెంబర్ 10న సర్టిఫికెట్ జారీ చేసింది. పనులు పూర్తికాకుండానే 2021 మార్చి 15న ఏజెన్సీకి పనులు పూర్తైనట్లు సర్టిఫికెట్ ఇచ్చేసింది అప్పటి మిగతా 9లో..

## తెలంగాణలో బదిలీల పర్వం

### 40 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థాన చలనం



హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగు తోంది. తాజాగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారంలోగా బదిలీ చేసిన కార్యా లయంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ 40 మంది మున్సిపల్ కమిషనర్లు బుధవా రమే కొత్త కార్యాలయంలో బాధ్యతలు తీసుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదీల ప్రక్రియ కొనసాగుతోంది. చాలా శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం కలుగుతోంది. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలోకి 395 మంది ఎంపీడీవోలను సర్కార్ వేరే చోటుకి పంపింది. మిగతా 8లో..

## తెలంగాణలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : రాష్ట్రంలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ అదనపు కలెక్టర్ చిత్రమిశ్రాను ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్‌ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాను ఉట్నూరు ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. మిగతా 8లో..

బదిలీ అయిన అధికారుల వివరాలు..

| అధికారి పేరు | ప్రస్తుతం | బదిలీస్థానం |
|---|---|---|
| జి సుధీర్‌బాబు | సీపీ, రాచకొండ | ఐజీ, మల్టీజోన్-2 |
| డా.తరుణ్‌జోషి | ఐజీ, మల్టీజోన్-2 | సీపీ, రాచకొండ |
| ఎం శ్రీనివాసులు | వెయిటింగ్ | సీపీ,రామగుండం |
| ఎల్ఎస్ చౌహాన్ | సీపీ రామగుండం ఉత్తర్వులు రద్దు | డీఐజీ జోగులాంబ జోన్ కొనసాగింపు |
| జోయల్ డేవిస్ | జోగులాంబ జోన్ డీఐజీ ఉత్తర్వులు రద్దు | జాయింట్ సీపీ సైబరాబాద్ ట్రాఫిక్ |
| నారాయణనాయక్ | జాయింట్ సీపీ సైబరాబాద్ ట్రాఫిక్ | ఎస్ఆర్‌జీ, సీఐడీ |
| కే.అపూర్వరావు | ఎస్పీ, ఉమెన్‌సేఫ్టీ వింగ్ | ఎస్పీ విజిలెన్స్, టీఎస్ఆర్టీసీ |
| డి ఉదయ్‌కుమార్‌రెడ్డి | ఎస్పీ ట్రాన్స్‌కో | డీసీపీ, సౌత్‌వెస్ట్‌జోన్ |
| ఆర్.గిరిధర్ | డీసీపీ, ఎస్ఓటీ మల్కాజిగిరి | డీసీపీ ఈస్ట్‌జోన్ హైదరాబాద్ సిటీ |
| డి మురళీధర్ | వెయిటింగ్ | డిప్యూటీ డైరెక్టర్ పోలీస్ అకాడమీ |
| బి.నవీన్‌కుమార్ | డిప్యూటీ డైరెక్టర్ పోలీస్ అకాడమీ | రిపోర్ట్ టు డీజీపీ |

## పంజాబ్-హర్యానా బోర్డర్‌లో యుద్ధ వాతావరణం



9లో..

- దేశ రాజధానిలో మరోసారి కదంతొక్కిన రైతులు

# వెంటాడి.. వేటాడుతాం

తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా

నన్ను చంపితే మీరు ఉంటరా..

నా కట్టె కాలేవరకు తెలంగాణ కోసం పోరాడుతా..

మళ్లీ డబుల్ స్పీడ్‌తో అధికారంలోకి వస్తాం..

అసెంబ్లీ తీర్మానం సరే.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

సంపూర్ణమైన నీటి వాటా వచ్చే వరకు కొట్లాడుతాం

దమ్మంటే మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోయాలి

అసెంబ్లీ అయ్యాక మేం కూడా సందర్శిస్తాం

రాష్ట్రంలో దద్దమ్మల రాజ్యం

ఇది రాజకీయ సభకాదు..ఉద్యమ సభ..

మాజీ సీఎం కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా జలాల వాటా వచ్చే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వెంటపడి వేటాడ్తాం.. అది సాధించే వరకు నిద్రపోనియం.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరుగనివ్వరా.. నా కట్టె కాలే వరకు తెలంగాణ కోసం పోరాడుతా.. అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కృష్ణాజలాల వాటా సాధన కోసం మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. కృష్ణాజలాల ప్రాజెక్టును కేంద్రానికి అప్పగించడంపై అసెంబ్లీ తీర్మానం చేసిందని, దాంతో సరిపోదని, ఇక అసెంబ్లీ బంజేసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెల్లి కృష్ణా ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణకు రావాల్సిన జలాల వాటా వచ్చే వరకు ప్రధానిపై, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.మ కృష్ణాజలాల వాటా దక్కే విధంగా పోరాడాలన్నారు. కృష్ణాజలాల వాటా కోసం 24ఏండ్లుగా పోరాడుతున్నానని, తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటికీ కృష్ణా ట్రిబ్యునల్‌కు లేఖలు రాస్తునే ఉన్నామని చెప్పారు. తన హయాంలో కేంద్రం నుంచి అనేక బెదిరింపులు, ఒత్తిళ్లు వచ్చినా తట్టుకున్నాం.. కానీ కృష్ణాజలాలు అప్పగించలేదన్నారు. చివరకు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేసినా ఒప్పుకోలేదన్నారు. సంపూర్ణమైన నీటి వాటా వచ్చే వరకు కొట్లాడుతూనే ఉంటానన్నారు. కాళేశ్వరం ఒక ఆట బొమ్మ కాదన్నారు. మేడిగడ్డలో ఏముందని, కాళేశ్వరం పెద్ద ప్రాజెక్టు అని అందులో 250 పిల్లర్లు ఉన్నాయని, 1200 కిలో మీటర్లు కాల్వ ఉందని, 19సబ్‌స్టేషన్లు ఉన్నాయని, 20 రిజర్వాయర్లు ఉన్నాయని చెప్పారు. అన్ని ఉన్నప్పుడు అందులో రెండు మూడు కుంగడం సహజమని, దానిని సరిచేసి నీల్లు ఇవ్వడం వదిలేసి ఏదో తప్పు జరిగిపోయిందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. గతంలో నాగార్జున్‌సాగర్, ఎస్సారెస్పీ, మూసీ ప్రాజెక్టులు కుంగిపోలేదా అని ప్రశ్నించారు. మేము కూడా అసెంబ్లీ అయ్యాక మేడిగడ్డను సందర్శిస్తామన్నారు. అహంకారంతో, దుర్మార్గంతో కాంగ్రెస్ మిగతా 2లో..

## రైతు రుణమాఫీపై

# అధికారుల అధ్యయనం

- రైతుల అప్పుల వివరాలు సేకరిస్తున్న అధికారులు
- డేటా రాగానే రుణమాఫీ అమలుచేస్తాం
- ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్,ఫిబ్రవరి13 : రైతు రుణమాఫీపై ధరణి కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల అప్పుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. డేటా రాగానే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని చెప్పారు. అలాగే బోనస్ కింద రూ. 500 చెల్లిస్తామన్నారు. వరికి మద్దతు ధర ప్రస్తుతం రూ. 2060 రూపాయలుగా ఉంది. తాము రూ. 2600 చెల్లిస్తామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు వేగంగా చర్యలు తీసుకుంటోంది. 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. ఇప్పుడు ఎంతో కీలకమైన రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ స్కీమ్ ద్వారా ఎకరాకు రూ. 15 వేలు ఆర్థికసాయం అందిస్తామని తెలిపింది. రైతు కూలీలను ఆదుకుంటామని భరోసా ఇచ్చింది. వారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని భరోసా కల్పించింది. రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఒకేసారి రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే దిశగా చర్యలు ప్రారంభించింది. రైతు రుణమాఫీపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-02-2024


## సహకార సంఘం ఇంచార్జ్ ఛైర్మెన్ గా బూరోళ్ల అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ సహకార సంఘం ఇంచార్జ్ ఛైర్మెన్ గా, బూరోళ్ల అశోక్ బాధ్యతలు చేపట్టారు. గత విండో ఎన్నికలలో అందరు బారాస నాయకులే గెలుపొందారు. అప్పుడు ఛైర్మెన్ పదవికి గోపులక్ష్మి, బూరోళ్ల అశోక్ ఇద్దరు పోటీపడ్డారు.అప్పటి ఎమ్మెల్లే ఆశన్నగారి జీవన్ రెడ్డి సమక్షములో ఇద్దరికి చెరి రెండున్నర ఏళ్లని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే గోపులక్ష్మి కుమారుడు గోపు రంజిత్,ఎమ్మెల్లే కు సన్నిహితుడు కావడముతో గత సంవత్సరం డిసెంబర్ వరకు లక్ష్మి ఛైర్మెన్ గా గోనసాగింది.అసెబ్లీ ఎన్నికలలో ఆశన్నగారి జీవన్ రెడ్డి ఓటమి చెందడముతో చాలామంది బారాస నాయకులు బీజేపీ,కాంగ్రెస్ పార్టీలో చేరారు.సొసైటీ డైరెక్టర్ లు బూరోళ్ల అశోక్ తో సహ ఎక్కువ మొత్తం లో కాంగ్రెస్ తీర్థ పుచ్చుకున్నారు. ఛైర్మెన్ పదవికి అవిశ్వాస తీర్మాణం కొరకు డైరెక్టర్లు మొగ్గుచూపటముతో,ముందుగానే గోపు లక్ష్మి సొసైటీ పదవికి రాజీనామా చేశారు.దీనితో రెండునెలల క్రితం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం,ఇంచార్జ్ ఛైర్మెన్ గా ముల్లంగి గ్రామానికి చెందిన బూరోళ్ల అశోక్, అలాగే వైస్ ఛైర్మెన్గా మానిక్ బండార్ గ్రామానికి చెందిన శేఖర్ పదవి బాధ్యతలు చేపట్టారు.ఆయనకు ఎంపీటీసీ 1 వెంకటేశ్వర్ రావు,డైరెక్టర్లు జిట్ట చిన్న గంగాధర్,కాశీనాథ్ రావు,గంగాధర్,మాజీ ఛైర్మెన్ గోపు లక్ష్మి,వైస్ ఛైర్మెన్ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహనను పెంపొందించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన(పథకం) పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను వివరిస్తూ, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. కమ్మరులు, స్వర్ణకారులు, కమ్మరులు, వడ్రంగులు, శిల్పులు, చేతి వృత్తుల వారు, హస్తకళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చని అన్నారు. వడ్రంగులు, పడవల తయారీదారులు, కమ్మరులు, తాళాల తయారీదారులు,



బంగారం/వెండి ఆభరణాల పని చేసేవారు, శిల్పులు, చర్మకారులు, తాపీ పనివారు, చీపురు తయారీదారులు, రజకులు, దుస్తులు కుట్టే దర్జీలు, చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే, ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 7 రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. అంతేకాకుండా వృత్తి పరికరాలు సమకూర్చుకునేందుకు వీలుగా టూల్ కిట్ కోసం 15000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులు నామమాత్రంగా కేవలం ఐదు శాతం వడ్డీపై రుణ సదుపాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని సి.ఎస్.సి కేంద్రాల ఆపరేటర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులకు కలెక్టర్ హితవు పలికారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అయితే, గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు తీసున్న వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి, కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. ఈ సదస్సులో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎం.ఎస్.ఎం.ఈ అధికారి రాజేష్ యాదవ్, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డాక్టర్ సూరి సిద్దయ్య, పంచాయతీల కార్యదర్శులు, సి.ఎస్.సి ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరుణాపురం దేవాలయము సందర్శించిన క్రైస్తవ భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా (13) మంగళవారం

వరంగల్ జిల్లాలోని కరుణాపురంలో నూతనంగా నిర్మించిన చర్చ్ దేవాలయంను దూదిగాం సిఎస్ఐ సంఘ సభ్యులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు వారి కృతజ్ఞత కానుకలు చెల్లించినారు ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి ఫాదర్ ఎం మోతే ప్రసాద్ను కోశాధికారి జాన్ వెస్లీ సెక్రెటరీ కనకరాజును కరుణాపురం సంఘ సభ్యులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## టీయుడబ్ల్యుజే ఐజేయు డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజే) యూనియన్ డైరీని నిజామాబాద్ కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ యూనియన్ పూర్వాపరాలు, ప్రస్తుత స్థితిగతులపై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అక్రిడిటేషన్ కార్డు సమస్యతో పాటు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నిర్మాణం గురించి కలెక్టర్ తో ప్రస్తావించారు. దీంతో స్పందించిన కలెక్టర్ అర్ అండ్ బి అధికారులతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయింపు, టెండర్ వివరాలను వెంటనే తెలపాలని, నిధులు మంజూరైతే, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా అక్రిడిటేషన్ సమస్యను పరిష్కరిస్తామని, జూన్ లో రెన్యూవల్ కాకపోతే అదే నెలలో సమస్యలు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. అరవింద్ బాలాజీ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, జిల్లా కోశాధికారి సిరిగాధ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రమోద్ గౌడ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్, నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు టిఆర్ఎస్ పార్టీ

### టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### ఎమ్మెల్సీ కవితతో జగిత్యాల బీఆర్ఎస్ కౌన్సిలర్ల భేటీ

### వైస్ చైర్మన్ పై అవిశ్వాసంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

క్రమశిక్షణకే ప్రాధాన్యతనిస్తూ టిఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాద్ లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్ పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులోనూ సమానావకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు. అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయవలసిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్ లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు.

## వెంటాడి.. వేటాడుతాం

(మొదటి పేజీ తరువాయి)..

నాయకులు మాట్లాడుతున్నార న్నారు. "మీరు అంత మగాళ్లా.. నన్ను చంపి మీరు ఉంటరా.. మీకు అంత దమ్ముందా..రా" అంటూ రాష్ట్ర కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు. చేతగాక.. పాలన చేయలేక పొద్దున్లేస్తే కేసీఆర్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రంలో దద్దమ్మల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు. "మేడిగడ్డ బొందల గడ్డకాదు.. కాళేశ్వరంలో నీళ్లు ఉన్నాయి.. మీకు దమ్ముంటే నీళ్లు ఎత్తిపోయండి" అని కేసీఆర్ సవాల్ విసిరారు. నీళ్ల విషయంలో వారికి అవగాహన లేదన్నారు. తెలివిలేకపోతే ఎవరినైనా అడిగి తెలుసుకోవాలని, ప్రతిపక్షంలో తనతోపాటు ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నారని, కనీసం వారినైనా అడిగి తెలుసుకోవాలని సూచించారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి


### రోడ్డు భద్రత మాసోత్సవాల్లో జిల్లా జడ్జి సునీత కుంచాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీసు శాఖ ఆధ్వర్యంలో విధించిన ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రజలు తప్పకుండా పాటించాలని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల సూచించారు. 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2024 అవగాహన కార్యక్రమములో భాగంగా మేఘన ఇన్సిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో ఓరల్ అండ్ మ్యాక్సో ఫేషియల్ సర్జరీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ హాస్పటల్ నుంచి ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీ అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ హాజరై జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ హస్పటల్ నుంచి ప్రారంభమై ఆర్.టి.సి బస్టాండ్ తిలక్ గార్డెన్ రైల్వే స్టేషన్, ఎన్.టి.ఆర్ చౌరస్తా, పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అలాంటి యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి మంచి భవిష్యత్తును కోల్పోకూడదు అని సూచించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమాలే ప్రధానమని, వాహనాదారులు ప్రతీ ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించాలని, రోడ్డు ప్రమాదాలలో ముఖానికి లేదా శరీరానికి బలమైన గాయాలు లేదా ఎముకలు విరిగినప్పుడు సర్జరీ ద్వారా బాగు చేయవచ్చు కాని తలకు గాయం అయితే చాలా కష్టం కాబట్టి హెల్మేట్ ధరించకుండా అజాగ్రత్తగా వాహనం నడిపి తమను నమ్ముకున్న తల్లిదండ్రులకు గర్భశోకం రాకుండా చూడాలని తెలియజేశారు. కావున యువత తప్పకుండా వాహనం నడిపేటప్పుడు హెల్మేట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, పోలీసు అధికారులు, మేఘన డెంటల్ కాలేజ్ డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శుభాకార్యానికి హాజరైన ప్రజాప్రతినిధులు నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం జక్కల్ దానితండా గ్రామంలో మంగళవారం బి ఆర్ ఎస్ నాయకుడు బన్సీ లాల్ నాయక్ అన్న కుమారునిపెళ్లి వేడుకలకు హాజరైన బాన్సువాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు, ఆత్మ కమిటీ చైర్మన్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బి. మోహన్ నాయక్, బాన్స్ వాడ పి ఏ సి ఎస్ చైర్మన్ ఏ రువాలా కృష్ణారెడ్డి, బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహకులు భగవాన్ రెడ్డినూతన వదువరులను ఆశీర్వదిస్తు.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి,, కాదులాపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, బి ఆర్ ఎస్ మండల పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు ,మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోడ చందర్, తదితరులు, పాల్గొన్నారు.

# మెనుప్రకారమే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి

### పరిసరాలు బాగుంటే మనమంత బాగుంటాం.

### జెడ్ పి ఛైర్మెన్.

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల చిన్నపూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భనుగా ఆయన మురికి కాల్వలను, రోడ్లప్రక్కన యున్న పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను సుబ్రపరిచారు.ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ప్రజలంతా పరిసరాలను సుబ్రంగా ఉంచుకెంటేనే ఆరోగ్యాంగా యుంటారని, ఎంతసంపాదించిన ఆరోగ్యాంగాలేకుంటే అంత సూన్యమన్నారు. ప్రజలంతా ఆరోగ్యాంగా యుండాలని ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు.ప్రైమరి పాఠశాలలో పిల్లలతో ముచ్చటించి, పిల్లలకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వకులకు సుచించారు. ఈ కార్యక్రమములో ఈయనతోపాటు మండల ప్రత్యేక అధికారి ముత్తన్న, ఎంఎంపీడీఓ శ్రీమతి క్రాంతి,మండల,ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ.మంతెన సత్యనారాయణ, గ్రామప్రజలు, పంచాయతీ సెక్రెట్రి, తదితరులు పాల్గొన్నారు.







జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-02-2024


# ఇందూర్ టు అయోధ్యకు స్పెషల్ ట్రైన్





## జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ ధర్మపురి, ఎమ్మెల్యే ధన్పాల్
## నిజామాబాద్ పార్లమెంటు నుంచి 1344 మంది భక్తులు ప్రయాణం
## త్రాగునీరు, భోజన సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే సూర్యనారాయణ

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుంచి అయోధ్యకు ఏర్పాటు చేసిన నూతన రైలు సర్వీస్ ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు.నిజామాబాదు పార్లమెంట్ పరిధిలో ఉన్న వివిధ నియోజకవర్గాల నుంచి హిందూ బంధువులు పెద్దఎత్తున అయోధ్యకు బయలుదేరారు. ప్రత్యేక ట్రైన్ అస్తా సికింద్రాబాద్ నుంచి బయలుదేరనుండగా పార్లమెంట్ పరిధిలో 1344 మంది భక్తులు ఉ ఒడటంతో వారికీ ఇబ్బంది కాకుండా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవతీసుకొని నిజామాబాదు నుంచే వెళ్ళేవిదంగా భక్తులకు సౌకర్యం కల్పించారు. ఈ సందర్బంగా తెలంగాణ అయోధ్య ట్రస్ట్ కో కన్వీనర్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ భవ్యమైన బాల రాముని దర్శించుకోవడం హిందువుల 500 ఏళ్ళ నాటి కల సాకారం అయిందని, ఎంతో మంది కర సేవకుల ప్రాణాత్యగాల ఫలితం, వారి ఆత్మలు కూడా నేటితో శాంతిస్తాయని, ఆ బాల రామున్ని దర్శించికోవడం పూర్వజన్మ సుకృతం అని, రామారాజ్యానికి ఇది ఆరంభం అని అన్నారు. భక్తులందరికి ప్రయాణ మార్గంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఫుడ్, వాటర్ ఏర్పాటు చేశామని, అయోధ్య చేరుకున్నాక దర్శనం కూడా ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేసారు. హిందూ బందువులకు ఈ అవకాశం కల్పించిన బిజెపి కేంద్ర నాయకత్వానికి, మోడీకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ధన్పాల్ లక్ష్మి బాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ ద్వారా నిజామాబాదు పార్లమెంట్ నుంచి వెళ్లే భక్తులందరికి భోజనం, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పల్లె గంగారెడ్డి,పెద్దోళ్ల గంగారెడ్డి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ,భోగ శ్రావణి,కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేటర్ల యూటర్న్



### సొంతగూటికి చేరుకున్న ఇద్దరు కార్పొరేటర్లు
### బిఆర్ఎస్ నుంచి బిజెపి లోకి వలసల ప్రారంభం
### పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇద్దరు బిజెపి కార్పొరేటర్లు యూ టర్న్ కొట్టారు. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసి కార్పొరేటర్లు గెలుపొందిన అప్పటి పరిస్థితుల కోసం 39వ డివిజన్ కార్పొరేటర్ నిచెంగ్ లతా కృష్ణ, 50వ డివిజన్ కార్పొరేటర్ బట్టు రాఘవేంద్ర రాము తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.అయితే ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమి తో పాటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల వారు తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ లోని 39, 50 డివిజన్ లకు చెందిన నిచ్చెంగ్ లత కృష్ణ, బట్టు రాఘవేంద్ర రాము లకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధి కేవలం నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి తోనే సాధ్యం అవుతుందని నమ్మి ఈ రోజు పార్టీలో నూతనంగా చేరిన కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఇందూర్ పార్లమెంట్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ బానిస సంకెళ్లు తెంచుకొని బిజెపిలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు విజయ్, సుక్క మధు, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, వెల్డింగ్ నారాయణ,పంచ రెడ్డి ప్రవళిక శ్రీధర్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుట్ట వీరేందర్,పార్టీ నాయకులు బట్టికిరి ఆనంద్, శివునూరి భాస్కర్ చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు



టైమ్స్ ఆప్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. మా నాయకులు బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ చరిత్ర మచ్చ లేనిది అని అయన పై ఆరోపణలు చేసి మీ ప్రభుత్వ వైఫల్యం ను కప్పి పుచ్చి ప్రజల దృష్టి మరలిచే ప్రయత్నంచేస్తున్నారు అని అన్నారు.జనాలు అన్ని గమనిస్తున్నారు. పూటకో పార్టీ మార్చే వాళ్ళు పోచారం శ్రీనివాస్ రెడ్డి గురించి వాళ్ళ కుటుంబం గురించి మాట్లాడం దయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉంది అని ఎద్దేవా చేశారు.ముందు మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తి చేయాలని హితవు పలికారు.వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు అసత్య ఆరోపణలు చేయడం తగదు అని అధికారం లో ఉన్నాం కదా అని విర్ర విగాకుండ ఉండాలని అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలి అని మా నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం అని గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి,పుర చైర్మన్ జంగం గంగాధర్ , సొసైటీ చైర్మన్ కృష్ణ రెడ్డి , సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్ రామ్ రెడ,ఏ ఎం సి చైర్మెన్ ఎన్. నర్సింలు , పట్టణ అధ్యక్షులు పాత బాలకృష్ణ గుప్తా, మండల అధ్యక్షులు మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ షేక్ జుబేర్ , మాజీ ఎంపిపి మొహమ్మద్ ఎజాజ,బుడిమి మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్లా శ్రీధర్,కాప్షన్ బాబ,వహాబ్,వనం గంగాధర్,నర్సన్న చారీ,పట్టణ కౌన్సిలర్ లు హకీమ్, రమాదేవి రాజా గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ ఇలియాస్ అలీ, యూసుఫ్, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

## బాన్సువాడ మండలం కొత్తబాద్ గ్రామంల్లో ఉన్న కేజీబీవీ ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### విద్యార్థులకూ మెనూ ప్రకారం భోజనం కరువు,ఉడికి ఉడకని అన్నం,పప్పులు , డైలీ లీలశారుతో భోజనం పెడుతున్నారు...
### నిద్ర మత్తులో (జి సి డి ఓ) జిల్లా అధికారూలు,
### ఇప్పటికి అయినా మీరు స్పందిస్తారా..?
### టి. ఎన్. వి .ఎస్. జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్....

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:





కొత్తబాద్ గ్రామంల్లో ఉన్న కేజీబీవీ ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల ఇష్టాను సారంగా వ్యవ హారిస్తునరాని తెలంగాణ నవనిర్మాణ విద్యారి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన విలేకరుల సమా వేశంలో మాటా ్లడుతూ కనీసం విద్యార్థు లకూ ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనం పెడుతలేరని, ఉడికి ఉడకని అన్నంతో పప్పులు లెని లీలాశరుతో విద్యార్థులకూ భోజనం పెడు తున్నారాని ఆయన పేర్కొ న్నారు. మరియు ఈ కేజీబీవీ లలో అనేక అక్రమలు జరుగుతునయని ఆయన అన్నారు. ఇదంతా కే జీ బీవీ జిల్లా జి సి డి ఓ ఆఫీసర్ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా డి ఈ ఓ కేజీబీవీ ల ఎస్ ఓ ప్రిన్సిపాల్ పై వెంటనే విచారణ కమిటీ వేసి పరీక్షల సమయంలో విద్యార్థులకూ ఎటువంటి ఇబ్బందులకూ గురి కాకుండా చూడాలని ఆయన అన్నారు. అందుకని వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఈఎస్ఓ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులనూ కోరారు.లెని ఎడల తమ టి ఎన్ వి ఎస్ విద్యార్థి సంఘాం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ ముట్టడి చేపట్టి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సాద్వినియోగం చేసుకోవాలి

### ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వికసిత్భారత్ సంకల్ప యాత్ర - 2 పేరుతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. నిజామాబాద్ నగరంలోని నాగారం 10వ డివిజన్ లోని గోశాల వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర -2 కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్దే లక్షంగా దేశంలో పల్లెలు, పట్టణాల అభివృద్దే ద్యేయంగా పని చేయడం జరుగుతుందని, అట్టడుగు స్థాయి నుంచి చిట్టచివరకు ఉన్న నిరుపేదలకు కూడ కేంద్ర ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో బిజెపి పార్టీ పని చేస్తుందన్నారు. అందులో భాగంగా నవంబర్ 15న ఆదివాసీ ముద్దుబిడ్డ బిర్స ముండా జయంతి, ఆదివాసీ గౌరవ దివస్ సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ఢిల్లీ నుంచి గల్లీ, గల్లికి మోడీ సంక్షేమ పథకాల బండి రెండో విడత వస్తుందని, కేంద్రప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం వారి సంక్షేమం కోసం ఉజ్వల యోజన క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్స్, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, ఉచిత కరోనా టీకా, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ పథకంతో ఐదు లక్షల బీమా, ముద్ర యోజన కింద చిరు వ్యాపారులకు చేయూతగా, సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడబిడ్డలకు ఆర్థిక భద్రత, అవాస్ యోజన కింద పేదలకు ఇళ్ల నిర్మాణం, విశ్వకర్మ యోజన కింద చేతి వృత్తుల వారికీ చేయూతగా ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా అర్హులైన వారందరు వెంటనే దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మనాయక్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిషోర్, సుదీర్, ప్రవళిక, శ్రీధర్, మెట్టు విజయ్, సుక్క మధు, ఆకుల శ్రీనివాస్, వెల్డింగ్ నారాయణ, మండల అధ్యక్షుడు వీరేందర్, గడ్డం రాజు, పవన్, చిరంజీవి సతీష్, గట్ల గంగాధర్, దీపక్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేసుకుంటున్న మహిళ పై దాడి

### - పిల్లలను ఎత్తుకపోతున్నారనే వదంతులతో దాడి



టైమ్స్ అఫ్ వార్త రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని బస్టాండ్ లో పోచమ్మ అనే మహిళ భిక్షాటన చేసుకుంటూ ఉండగా, ఇటువంటి వారే పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారన ఆమె అనుమానస్పదంగా కనిపించడంతో స్థానికులు మహిళపై దాడి చేశారు. స్థానికులు వెంటనే 100 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించగా రామాయంపేట మండల పోలీస్ లు మహిళను పోలీసు స్టేషన్ కి తరలించారు. వెంటనే మహిళ వివరాలు తెలుసుకొని రోజు భిక్షాటన చేసే యాచకురాలుగా గుర్తించామన్నారు.ఈ సందర్బంగా రామాయంపేట ఎస్ ఐ ప్రెస్ మీట్ పెట్టి క్రింది విదంగా తెలిపారు. సోమవారం ఉదయం ఎవరో ఒక మహిళ చిన్న పిల్లల్ని ఎత్తుకుపోతుండగా ఆమెను పట్టుకున్నట్టు, చాలా రకాలైనటువంటి వదంతులు రామాయంపేటలోని సోషల్ మీడియా గ్రూపులలో ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే సోమవారం ఉదయం బస్సు ఎక్కడానికి ఒక మహిళ రాగా ఆమెను చూసిన ప్రయాణికులు, ఆమె చిన్నపిల్లలను ఎత్తుకెళ్లే మహిళ గా భావించగా, ఆమె బస్సు దిగి బస్టాండ్ నుంచి నడుచుకుంటూ బయటకు వస్తుండగా, అక్కడ ఉన్నవారు ఆమెని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సీసీటీవీ కెమెరాలలో కూడా ఆమె బస్సు నుంచి ఒక్కతే దిగి, బస్ స్టాండ్ నుంచి బయటికి వచ్చిందని రుడి అయినది. దయచేసి ఎవరు వదంతులను వ్యాప్తి చేయకండి, ఇతరులను అభద్రత భావానికి గురి చేయకండని రామాయంపేట ఎస్సై అన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అరుణ గుప్త పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాత బాలకృష్ణ గుప్తా అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళ రాజకీయ ఎదుగుతుందని అకసుతో మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎస్పీ సింధు శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. గోల్కొండ కోటను ఏలిన మహావీరుడని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, తాటిపాముల బాబాగౌడ్, కాసాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## బాన్సువాడ డిఎస్పీగా సత్యనారాయణ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎన్నికల కమిషన్ సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలలో బదిలీలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. పంచాయతీ రాజ్, ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి.

అందులో భాగంగా బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి హైదరాబాద్ ఏసీబీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బదిలీపై వస్తున్న హైదరాబాద్ ఇంటెలి జెన్స్ లో విధులు నిర్వహిస్తున్న సత్య నారాయణ బాన్సువాడ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించ నున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-02-2024


## బీర్కూర్ నుండి బాసరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రం నుండి బాసరకు సరస్వతి మాత భక్తులు మంగళవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. నేటితో తొమ్మిదవ సారి పాదయాత్ర పూర్తి చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 75 కిలోమీటర్లు రెండు రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. వసంత పంచమి అమ్మవారి జన్మదినం నాడు బాసరకు చేరుకొని గంగా స్నానం ఆచరించి ఆమెను మనసారా దర్శించుకుంటే కోరిన కోరికలునెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.బాసరకు చేరుకున్న బాన్సువాడ పాదయాత్ర భక్తులు.బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్యా జ్ఞాన సరస్వతి ఆలయం నుండి సోమవారం బయలుదేరిన సరస్వతి దీక్షా స్వాములు, భక్తులు, మాత స్వాములు, మంగళవారం సాయంత్రానికి బాసర చేరుకున్నారు. రెండు రోజులపాటు 72 కిలోమీటర్లు ప్రయాణించి బాసరకు చేరుకొని గంగా స్నానం ఆచరించి శ్రీ విద్య జ్ఞాన సరస్వతి అమ్మవారిని మనసారా దర్శించుకున్నట్లు భక్తులు తెలిపారు. ప్రతి ఏటా వసంత పంచమి కంటే రెండు రోజుల ముందు బాన్సువాడ నుండి బాసరకు పాదయాత్ర గా బయలుదేరి వెళ్లడం గత కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న ఆచారం. సరస్వతి దీక్ష స్వాములు ఇరుముడి కట్టుకుని బయలుదేరగా, వారి వెంట భక్తులు, అమ్మ స్వాములు, యువకు లు, వందల సంఖ్యలో వెళ్లడం గర్వించదగ్గ విషయం. పాదయాత్ర స్వాములకు సోమవారం మధ్యాహ్నం నెమలి ఆలయంలో భోజనం, రాత్రికి రుద్రూర్ రైస్ మిల్ ఆవరణలో అల్పాహారం, మధ్యాహ్నం బోర్గావ్ లో భోజనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 600కు పైగా భక్తులు బాసర పాదయాత్రలో పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు.

## పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని ఒక ప్రైవేటు పాఠశాలలోని 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక లక్ష్యంతో ముందుకు సాగి శ్రద్ధగా చదివితే అనుకున్నది సాధించవచ్చున్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, నేను కూడా ఐఏఎస్ కావడానికి మూడుసార్లు ప్రయత్నం చేశానని మూడోసారి ఐఏఎస్ సాధించానని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, పిల్లల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు చలో నల్గొండ



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రం నుండి కెసిఆర్ తలపెట్టిన కృష్ణా జలాల హక్కుల పరిరక్షణ పేరిట నల్గొండలో చలో నల్గొండ పేరుతో టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు తరలి వెళ్లారు. తెలంగాణ భవన్ నుంచి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి....



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పెండింగ్ లో వున్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట టీజీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీవో రాజాగౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ను, బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న 5300 కోట్లకు పైగా బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, చంద్రకాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుల రైతు వ్యతిరేక విధానాల వల్ల

# ఫ్యాక్టరీలు మూత పడినాయి




**పాలకుల కుట్రలకు వ్యతిరేకంగా సారంగపూర్ ఫ్యాక్టరీని కాపాడుకుందాం**

**ఫ్యాక్టరీలు మూతపడడంతో రైతు కుటుంబాలు పరిస్థితి అన్నమో రామచంద్రగా మారింది**

**చదివిందుకొనే స్తోమత లేక వారి పిల్లలు మద్యానికి బానిసవుతున్నారు**

**ఫ్యాక్టరీల పునరుద్ధరీకరణకు రైతులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలి**

**మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించండి**

**రైతు సదస్సు సమావేశంలో తెలంగాణ చెరుకు రైతుల వేదిక కన్వీనర్ తుల రాజేందర్**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని తెలంగాణ చెరుకు ఉత్పత్తిదారుల వేదిక కన్వీనర్ తుల రాజేందర్ అన్నారు.చెరుకు ఉత్పత్తి దారుల సంఘం, రైతు ఉత్పత్తి దారుల సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్వర్యంలో రైతు సదస్సు స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ చెరుకు రైతు వేదిక కన్వీనర్ తుల రాజేందర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద పేరు పొందిన బోధన్ చక్కెర ఫ్యాక్టరీ గత పాలకుల తప్పుడు విధానాలు మూలంగానే ముత పడినాయని ఆయన అన్నారు. ఇది ఫ్యాక్టరీకి 16 వేల ఎకరాల విస్తీర్ణ భూమిని నాడు పాలకులు రైతు వ్యతిరేక విధానాల వల్ల ఫ్యాక్టరీ మూతపడడంతో రైతులు ఆ భూములను కోల్పోయారన్నారు. సారంగాపూర్ ఎన్సిఎఫ్ సహకార రంగంలో ఉన్న ఏకైక చక్కెర ఫ్యాక్టరీని గత పాలకుల పార్టీల వారు ఆక్రమించుకోవడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. వీరి కుట్రలకు వ్యతిరేకంగా చెరుకు రైతాంగం అప్రమత్తంగా ఉండి ఫ్యాక్టరీని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఫ్యాక్టరీలు మూతపడటం వల్ల చెరుకు రైతు కుటుంబాల పరిస్థితి అన్నమో రామచంద్ర లాగా కాలాన్ని వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరి పిల్లలు చదువుకు దూరమై మత్తు పదార్థాలకు అలవాటు పడి వీరి బ్రతుకులను నాశనం చేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వం ఫ్యాక్టరీలను తెరిపించేందుకు సబ్ కమిటీ వేసిందని, తక్షణమే సబ్ కమిటీ ఈ ప్రాంత ప్రజల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీలను తెరిపించాలని ఆయన డిమాండ్ చేశారు ఫ్యాక్టరీల పునరుద్ధీకరణకు రైతులు పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలను తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సదస్సులో ఫ్యాక్టరీలపై ఉన్న అప్పులన్నీ మాఫీ చేసి తక్షణమే తెర్పించాలని సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం కమిటీ సమావేశమై ఉద్యమ కార్యచరణ రూపొందించి ప్రకటించుకున్నారు. ఈ సదస్సులో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఎఫ్ బి ఓ చైర్మన్ పృధ్వీరాజ్,నాగయ్య, శ్రీనివాసు, వినయ్ కుమార్, రైతు నాయకులు బొడ్డు గంగారెడ్డి, సంతోష్, రాజారెడ్డి, ప్రసాద్ ప్రముఖ కవి ప్రసాద్, గంగన్న, దాసు, జెపి గంగాధర్, శ్రీనివాస్, మోహన్, రాజేశ్వర్, వంశీ భారతి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పద్ధతిలో నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలో తప్పుడు పద్ధతిలో నడుపుతున్న అక్షర గ్రూప్ స్కూల్స్, లండన్ ప్లే, ఎడిఫై, బ్రైట్ ఫౌండేషన్, కేంబ్రిడ్జ్ ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యూ నగర కమిటీ అధ్వర్యంలో నిజామాబాద్ మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో అక్షరా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అని పేరుతో ప్రచారం నిర్వహిస్తూ సెయింట్ థెరీసా స్కూల్ పేరుతో బోనఫైడ్ ఇస్తున్నారని, పాత మహమ్మదీయ ఫంక్షన్ హాల్ లో నిబంధనలకు విరుద్ధంగా ఎడిఫై స్కూల్ నిర్వహిస్తున్నారని, ఏటువంటి అనుమతి లేకున్నా ఓ కమర్షియల్ బిల్డింగ్ లో లండన్ ప్లే స్కూల్ పేరుతో నడుపుతున్నారని, మిగతా స్కూల్స్ ఎటువంటి నిబంధనలు పాటించకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు దోచుకుంటూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ దందాలను అరికట్టాల్సిన అవసరం విద్యాశాఖ అధికారుల పైన ఉందని,వెంటనే వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పై అధికారులకు సంబంధిత అధికారులపై పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నగర నాయకులు దేవిక,ఎనోజ్,వంశీ,రాజు పాల్గొన్నారు.

## శంభుని ఆలయ ఆవరణలో ఉన్న అన్యమతస్తుల అక్రమ దుకాణాలను వెంటనే తొలగించాలి

**ఇందూరు దేవాలయ పరిరక్షణ కమిటీ కన్వీనర్ పటేల్ ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శంభుని గుడి ఆలయ, నీలకంఠేశ్వర ఆలయ ఆవరణలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఈ విషయంలో ప్రభుత్వం వెతక వైఖరిని అలంబిస్తుందని, ఇదే విధానం కొనసాగితే హిందూ ఆగ్రహానికి గురికాక తప్పదని పటేల్ ప్రసాద్ హెచ్చరించారు. ప్రజలకు కష్టం వస్తే దేవుడి దగ్గరకు వెళ్లి చెప్పుకుంటారని కానీ ఇప్పుడు దేవుడికే కష్టం వచ్చింది కాబట్టి స్వయంగా ఆ దేవుడి చేతనే వినతిపత్రం ఇప్పించామని అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర విడి కళ్ళు తెరవాలని కోరారు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన, మహిమాన్వితమైన స్వయంభు లింగక్షేత్రము శ్రీ శ్రంబులింగేశ్వర స్వామి దేవాలయం శంభునిగుడిగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయము ఎన్నో సంవత్సరాలుగా అన్యమతస్తుల ఆగడాల మధ్యన భక్తుల రాకపోకలకు నోచుకోకుండా పోతుందన్నారు. హిందువులు అతి పవిత్రంగా భావించే దేవాలయ ప్రాంగణం చుట్టూ అన్యమతస్తులు అక్రమంగా దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు. దేవాలయ ప్రహరీని అనుకుని ఏర్పాటు చేసిన ఈ దుకాణాలు అక్రమమైనవే కాకుండా ఈ దుకాణాలు రోడ్డును ఆక్రమించి కూడా ఉన్నాయనేది వాస్తవం అని అన్నారు. ఈ విషయమై హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా నిరంతర పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని, గతంలో పోలీసు శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు అక్కడ ఉన్న దుకాణాలను వెంటనే తీయిస్తామని పలుమార్లు హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు తమ మాటను నిలబెట్టుకోలేదని ఆయన గుర్తు చేశారు. మా నిరంతర పోరాటాల కారణంగా అక్కడ ఉన్న చెప్పుల దుకాణాలను మాత్రం తొలగించి మిగతా వాటిని అలాగే వదిలేశారని, ఈ విషయం చాలా సున్నితమైనదని, హిందువుల ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి మీరు వెంటనే శంభుని గుడిని సందర్శించి ఆలయ ప్రహరీని ఆనుకొని ఏర్పాటుచేసిన దుకాణాలన్నింటినీ వెనువెంటనే తొలగించి దేవాలయ పవిత్రతను కాపాడటం కోసం తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. లేని పక్షంలో హిందూ సమాజం పెద్ద సంఖ్యలో దేవాలయాల్ని, దేవుడి ఆస్తుల్ని కాపాడటం కోసం రోడ్డు మీదకి వచ్చి నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాంటి స్థితి రాకుండా దేవాలయ ఆస్తులను దేవాలయ పవిత్రతను కాపాడే బాధ్యతను తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఈ రెండు దేవాలయాల ఆక్రమణాలను వెంటనే తొలగించి దేవుడికి న్యాయం చేసి హిందూ సమాజానికి అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నట్టు దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు రామరాజు, ప్రతాప్, మురారి, బంటు ప్రవీణ్, యోగేష్, రాహుల్, మనీ, రవి, శ్రీకాంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (14-02-24)R_times of varha main (13-2).qxd 2/14/2024 6:03 AM Page 5





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-02-2024



# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని బీబీపేట్ మండలంలోని మాందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు నెల రోజుల పాటు తన సొంత డబ్బులతో అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు, సామాజికవేత్త అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని కష్టపడి చదివి రాబోయే పరీక్షలకు సిద్ధం కావాలని, మంచి ఫలితాలు సాధించాలని అయన కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థులు పరీక్షల విషయంలో ఎలాంటి భయాందోళన చెందకుండా ఏకాగ్రతతో, ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షించేందుకు, విద్యార్థులు చదువు పై దృష్టి నిలిపేందుకు ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చడానికి సాయంత్రం వేళ అల్పాహారం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

ప్రధానోపాధ్యా యులు సారయ్య మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు దాత నాగరాజ్ గౌడ్ తన సొంత డబ్బులతో అల్పహారం అందిస్తానని ముందుకురావడం అభినందనీయమని పాఠశాల తరుపున ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వహీద్, పవన్, కృష్ణ, విజయానంద్, సులోచన, బాబు, రామారావు, శ్యామ్ పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకున్న టాడి కార్పొరేషన్...!

కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు పొదిళ్ల సాయిల్ వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు జారి పడి చనిపోగా దహన ఖర్చుల సహాయంగా 25000/- రూపాయల చెక్కులను టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా మంగళవారం మానుకోట జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న బాధిత కుటుంబాలకు చెక్కును అందజేసినారు.వెంటనే స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐ ఏ ఎస్ సార్ కి తాడి కార్పొరేషన్ ఎండి ఉదయ్ ప్రకాష్ సార్ కి, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి మహబూబాబాద్ బిసి కార్పోరేషన్ డి ఓ నర్సింహా స్వామి, సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ కి,మరియు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ కి వారి కుటుంబ సభ్యులు, కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ,ఎంపిటిసి బత్తిని అనిల్ , సొసైటీ అధ్యక్షులు పేరుమాండ్ల సాయిలు, కన్నగట్ల సత్యనారాయణ, బూర్గు యాకయ్య, గొల్లపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో నాసిరకం బోజనంపై అధికారుల విచారణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అంగన్వాడీ కేంద్రంలో నాసిరకం భోజనం పెడుతున్నారని నీళ్ళ చారు, ఉడకని అన్నం పెడుతున్నారంటూ ఓవ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కు పిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి పారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం ఐసిడిఎస్ బోధన్ సిడిపిఓ జానకి సూపర్ వైజర్ విజయరాణి విచారణ చేపట్టారు.ఈఅంగన్‌వాడి కేంద్రంలో నాసిరకం బోజనం పెడుతున్నారని,పలితంగా విద్యార్దులు అస్వస్తతకు గురవుతున్నారని స్థానికులు సోమవారం అధికారులకు పిర్యాదు చేశారు.అంగన్ వాడిలో బోజనం తిని పిల్లలు అస్వస్తతకు గురవుతున్నారని,ఆరోపణలు రావడంతో వీరిరువురు మంగళవారం సదరు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి విచారణ జరిపారు.మాజీసర్పంచ్ విజయ్ కుమార్, పిర్యాదు దారులు, గ్రామస్తుల సమక్షంలో విచారణ జరుపగా గ్రామానికి చెందిన ఓవిద్యార్ది అస్వస్తతకు గురి కావడానికి శారీరకంగా ఎదుగుదల లేక పోవడానికి అంగన్వాడి బోజనం కారణం కాదని విచారణలో తేలింది.విద్యార్దికి గతంలో ఉన్న అనారోగ్య కారణంగా విద్యార్ది అస్వస్తతకు గురైనట్టు సిడిపిఓ తెలిపారు. అంగన్వాడిలో నాణ్యమైన బోజనం పెడుతున్నట్టు విచారణలో తేలిందని అయితే సదరు విద్యార్థికి భోజనాన్ని ఇంటికే పంపడం అంగన్వాడీ టీచర్ చేసిన తప్పిదం అని అన్నారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం భొంచేయాలని,బోజనం ఇండ్లకు పెట్టకూడదని సిడిపిఓ అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు.

## ఆనారోగ్యంతో మృతిచెందిన ఓ అనాధ శవానికి అంత్యక్రియలు

తమ బాధ్యతగా నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అనారోగ్యంతో మృతి చెందిన ఓ అనాధ శవానికి ఇందూరు యువత సేవా సంస్థ సభ్యులు తమ బాధ్యతగా భావించి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఆర్మూర్ లో ప్రధాన రహదారి పై గుర్తు తెలియని ఓ అనాధ ఆనారోగ్యంతో ఉండగా అక్కడి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన ఇందూరు యువత వైద్యసేవల నిమ్మిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గత వారం రోజుల క్రితం అనాధ మరణించాడు. తనకు సంబంధించినవారు ఎవరు రాకపోవడంతో ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించాలని ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గంగాధర్ కోరారు.దీంతో మంగళవారం నిజామాబాద్ నగరంలోని దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దు కూరి సాయిబాబు బృందం ఈ పుణ్యకార్యానికి ముందుకు వచ్చింది.సంప్రదాయ పద్ధతిలో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత కార్య వర్గం కాసుల సాయితేజ,మద్ది గంగాధర్,జయదేవ్,ఆర్మూర్ పోలిస్ సిబ్బంది వినయ్ పాల్గొన్నారు.

## కళాశాల అధ్యాపకునికి డాక్టరెట్



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు జాఫర్ కు,డాక్టరేట్ పట్టా లభించింది. అధ్యా పకుడు జాఫర్, ఎక్కిస్ వి సదికె హిందీ కహానియే నౌకరి పేషవర్గ్ సమషియే, అనే సమస్యపై పరిశోధన చేశారు.ఇందుకు గాను ఆయనకు ఉస్మానియా యూనివర్ సిటీ హైదరా బాద్ నుండి సోమవారం పట్టా లభించింది.ఆయనకు ఉస్మానియా యునివర్ సిటి హెచ్ ఓ,ప్రొఫెసర్ మాయా దేవి డాక్టరెట్ ప్రధానం చేశారు.ఈ సందర్భముగా మాక్లూర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్,సిబ్బంది,మరియు విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు అభినందించారు.

## మంచినీటి సమస్యకు పరిష్కరించి, బోర్ వేయించిన మెదక్ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ పట్టణంలోని 13వ వార్డులో వేసవి కాలం త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎం ఎస్ ఎస్ ఓ తరపున మంచినీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ముందస్తుగా బోరు వేయించిన స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయ శంఖారావం మ్రోగిస్తుంది

కొమరం భీమ్ విజయసంకల్ప బస్సు యాత్రకు సిద్ధం కావాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి

నిర్మల్ క్లస్టర్ మీటింగ్ లో నియోజకవర్గ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిర్మల్ జిల్లాల్లో పార్లమెంటు నియోజకవర్గం స్థాయి క్లస్టర్ మీటింగ్ లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం క్లస్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాద్ పార్లమెంట్ లో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ విజయ శంఖారావం మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో పార్లమెంటు నియోజక స్థాయిలో మండలాల వారిగా కొమరం భీమ్ విజయ సంకల్ప బస్ యాత్ర రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు ప్రారంభం కాబోతోందన్నారు. ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్న వారిలో రైతు నాయకుడు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, నాయుడు రాజన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మా రెడ్డి, బీజేవైఎం కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, వినోద్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, దేవా నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాయిలో పడ్డ వ్యక్తిని కాపాడిన ఫైర్ సిబ్బంది

టైమ్స్ అఫ్ వార్త రామాయంపేట



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వేస్టేన్ సమీపంలో ప్రమాదవశాత్తు పాడుపడ్డ బావిలో పడిపోయాడు. వెంటనే గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తాళ్ల సహాయంతో బావిలోకి దిగి బయటకు తీసుకవచ్చి కాపాడారు. బావిలో పడ్డ వ్యక్తి హైదరాబాద్ ఘట్ కేసర్ కు చెందిన నిరంజన్ గా గుర్తించారు. అతనిని కాపాడిన ఫైర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లర్ లకు పంపే విధానంలో

అవకతవకలు చేసిన అధికారులపై చర్యల్లో అలసత్వం వద్దు

బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధాన్యం కొనుగోలు నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన జిల్లా అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు,నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ వినతి పత్రం సమర్పించారు.రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ కలిసి గతంలో గత నెల 6న ధాన్యం కొనుగోలు ఆవతకతలు జరిపిన జిల్లా అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తిరిగి మంగళవారం రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ వినతి పత్రం అందజేశారు.జెసి,డిస్టిక్ సివిల్ సప్లై ఆదికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన వివరించారు.రాజకీయ ఒత్తిడి వల్ల జెసి,డీఎస్ఓ లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని,తూతూ మంత్రముగా 5,6 మిల్లులపై కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం మీనాహా ఇంత జరిగినా జిల్లా అధికారులపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. రైస్ మిల్లర్లలో రభి దాన్యం టెండర్ విషయంలో ఏ రైస్ మిల్ లో కూడా ధాన్యం లేకపోయినా టెండర్లను పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై దాన్యం దోపిడి జరుగుతుందని తెలిసి కూడా రాష్ట్ర విజిలెన్స్ సమగ్ర విచారణ చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావు తీస్తుందని ఎండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం జిల్లా అధికారులపై చర్యలు తీసుకోకపోవడం ఈ కేంద్ర విజిలెన్స్ పంపి సమగ్రత విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్‌గా అపూర్వరావు

హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నూతన జాయింట్ డైరక్టర్ గా కె.అపూర్వ రావు (ఐపీఎస్) బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్ లోని తన ఛాంబర్ లో ఆమె మంగళవారం పదవీ బాధ్య తలు చేపట్టారు. సీఐడీ, ఎస్పీగా విధులు నిర్వర్తిస్తోన్న అపూర్వ రావుని టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా ప్రభుత్వం సోమ వారం నియమించింది. హైదరాబాద్ చెందిన ఆమె.. 2014 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. వనపర్తి, గద్వాల, నల్లగొండ జిల్లాలకు ఎస్పీగా గతంలో పనిచేశారు. టీఎస్ఆర్టీసీకి జాయిం ట్ డైరెక్టర్ గా ఒక మహిళా ఐపీఎస్ అధికారిణి నియమితుల వడం ఇదే తొలిసారి. టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.అపూర్వరావుకు సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ (ఐపీఎస్) శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెక్నికల్ కోర్సులకు పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

టెక్నీకల్ కోర్సులైన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ అండ్ హయర్ గ్రేడ్ పరీక్షలు ఈ నెల 24 నుండి 27 వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఈ నెల 24 నుండి 27 వరకు ఉదయం 10 నుండి మధ్యాన్నం 12. 30 గంటల వరకు తిరిగి మధ్యాన్నం 2 నుండి 4.30 గంటల వరకు నిర్వహింపబడుతుందని ఆయన తేలిపారు. అదేవిధంగా టైలరింగ్, ఎంబ్రాయిడర్, లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఈ నెల 25 నుండి 27 వరకు ఉదయం 10 నుండి మధ్యాన్నం ఒంటి గంట వరకు తిరిగి మధ్యన్నాం 2 నుండి 5 గంటల వరకు నిర్వహింపబడుతుందని డీఈఓ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-02-2024
6

# శ్రీ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి





జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి అన్నదాతలుగా బొడ్ల రాజమౌళి-లక్ష్మి ల కుమారులు అమర్నాథ్ భారతి, శ్రీకాంత్ శ్రీవిద్యలు దంపతులు ముందుకు రావడం జరిగిందన్నారు.ఆలయంలో పూజల అనంతరం సోమతీర్థాన్ని భక్తులందరికీ అందజేసి, అన్నదానానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అన్నదానానికి ముందుకు వచ్చిన దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి అన్నదాన కార్యక్రమంలో 250 కి పైగా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్కి ఆలయ సేవా సమితి సభ్యులు ఎర్రం చంద్రశేఖర్, కొమిరిశెట్టి దిగంబర్, విజయ్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, చంద్రకళ, జ్యోతి లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భూగర్భ జలాన్ని పెంచేలా చూడాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

భూమ్మీద పడే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టుకుని భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్ అన్నారు. భూగర్భ జల శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద భూగర్భ జలాల నిర్వహణ,నియంత్రణ, స్థిరమైన అభివృద్ధి అంశాలపై మంగళవారం మాచారెడ్డి మండలం భవానిపేట లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాటాడుతూ నీటిని పొదుపుగా వాడుకుంటూ భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సందర్భంగా నీటి ఆవశ్యకత, భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదలకు తీసుకోవలసిన పద్ధతులు,వాల్టా చట్టం,అంశాలపై రైతులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పశు వైద్య అధికారి సింహరావు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజు, ఎంపీటీసీ, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. గోల్కొండ కోటను ఏలిన మహావీరుడని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, తాటిపాముల బాబాగౌడ్, కాసాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోను శ్రీనివాస్ కి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

చింతకాని ఎండిఓ గా సేవలు అందించి ప్రజలందరితో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ బదిలీపై వెళుతుండగా వారిని సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. చింతకాని మండల తహసిల్దార్ ఏ. రమేష్, వి ఆర్ డి రవీందర్ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్స్ మండల అధికారులు, బొర్రా ప్రసాద్,ఓర్స్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్






రోడ్డు ప్రమాదాల నివారణకోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అయినప్పటికి ఎంతో మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, రోడ్డు ప్రమాదాల నివారణకోసం వాహనాదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాదారులు హెల్మేట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్బెల్టు ధరించాలని, డ్రైవింగ్ చేస్తు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం రోడ్డు ప్రమాదాలన వలన దాదాపు 320 మంది మరణిస్తున్నారని, 680 మంది క్షతగాత్రులు అవుతున్నారని, ప్రతీ సంవత్సరం 320 మంది మరణించడం వలన ఆ కుటుంబాలు నిరాశ్రయులు అవుతున్నారని ఆయన గుర్తు చేశారు. కావున వాహనాదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచించారు. మేఘన డెంటల్ కాలేజీ లో విధ్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ద్వారా రీజినల్ ట్రాన్స్పోర్టు శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని అన్నారు.మేఘన డెంటల్ కాలేజ్ లో అతి తక్కువ ఖర్చుతో చికిత్స.. డాక్టర్ సాయి చంద్ అనంతరం డాక్టర్ సాయిచంద్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ముఖానికి తగిలిన గాయాలకు గాను మేఘన దంత వైద్య కళాశాలలో అతితక్కువ ఖర్చుతో అత్యాధునిక పరికరాలతో చికిత్స నిర్వహించడం జరగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా సంభవిస్తున్నాయి అని నృత్య ప్రదర్శన ద్వారా విధ్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి హెల్మేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయ్ రామ్, ప్రొబేషనరీ ఐ.పి.యస్ బి. చైతన్య రెడ్డి, ట్రాఫిక్ ఎ.సి.పి టి. నారాయణ, నిజామాబాద్ ఎ.సి.పి కిరణ్ కుమార్, హెూమ్ గార్డ్సు ఎ.సి.పి పి. ఆరుణ్ కుమార్, ట్రాఫిక్ సి.ఐ వెంకట్ నారాయణ, ట్రాఫిక్ ఆర్.ఐ సతీష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ (హెడ్ ఆఫ్ ది డిపార్డుమెంటు ), డాక్టర్ శోభారాణి ( ప్రొఫెసర్), డాక్టర్ సాయిచంద్ ( అసోసియేట్ ప్రొఫెసర్), రమణరావ్ ( ఎ.ఓ), ఐ రాడ్ మేనేజర్ ఎమ్. వర్షా నిహంత్ తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే అఖిల భారత రైతు కార్మికుల భారత సమ్మెను జయప్రదం చెయండి

## ఏఐటీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఉమా మహేష్.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఫిబ్రవరి 16 న నిర్వహించ తలపెట్టిన అఖిల భారత రైతు కార్మికుల భారత సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ నేడు కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ నుండి ఐడీపీఎల్ వరకు ఆటో ర్యాలీ ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి,శ్రీనివాస్ లు జండా ఊపి ప్రారంభించగా ఐడీపీఎల్ వద్ద జరిగిన సమావేశానికి హరినాథ్ అధ్యక్ష వహించారు.ఈ సందర్భంగా ఉమ మహేష్, సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ బీజేపీ మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ వ్యక్తులైన ఆధాని,అంబానికి లాభం చేకూరేలా చేసి రైతులను,కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతుల లాభాలను రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ రైతుల ఖర్చులను మాత్రం రెట్టింపు చేసి ఎలాంటి ఆదాయం పెరగకుండా మరింత దిగజారేలా చేసారని, బీజేపీ తీసుకిరదాల్చిన రైతు చట్టాల వల్ల వస్తువులు బ్లాక్ మార్కెట్ ఏర్పడి రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని కావున ధరలు తగ్గాలంటే మోడీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టాలని దానికి సంకేతంగా జరిపే సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు,ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్, ఎల్లస్వామి,పూర్ణచందర్,గోపి,ప్రభాకర్,కరుణాకర్ లు పాల్గొన్నారు.

# భాగం సేవ ఫౌండేషన్ విద్యార్థులకు చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భాగం సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తుంది. దీనిలో భాగంగా సేవ ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ మండల పరిధిలోని చిన్న మండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం సేవ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయం చేస్తామన్నారు. భాగం సేవ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నిర్వాహకులు భాగం రాకేష్ ను గ్రామస్తులు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు బాగం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు ఖాన్ సైదులు గ్రామ పెద్దలు పరచగాని వెంకట రాములు , రమేష్ ఆత్మకూరు రవికుమార్, పూర్వ విద్యార్థుల రాంబాబు సతీష్ జానీ తదితరులు పాల్గొన్నారు

# బోనకల్ ఎంపీడీవోగా లకావత్ రాజు బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





మండల అభివృద్ధి అధికారిగా లకావత్ రాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ బదిలీల్లో భాగంగా మండల అభివృద్ధి అధికారిగా ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు.నూతనంగా పదవి బాధ్యతలూ స్వీకరించిన ఎంపీడీఓను కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారం అందిస్తామని,తన దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

# జీవిఆర్ సమక్షంలో ముఖ్య మంత్రి సహాయనిది చెక్కును అందజేసిన జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్, కూకట్పల్లి డివిజన్ పార్ట్, లోని పాపిరెడ్డి నగర్ నివాసి గుజ్జాల శ్రీనివాస్ రెడ్డి రాంరెడ్డి, ప్రమాద వశత్తు తన కుడి కాలు తొలగించాల్సి వచ్చింది, తనకు అబోణి ఏమినేషన్ శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కాలును అమర్చాలని నిమ్స్ దవాఖాన వైద్యులు తెలుపగ తను కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను సంప్రదించగ, ముఖ్యమంత్రి సహాయానిదికి ధరకాస్తూ చేయించారు. 125000/- లక్ష ఇరువై అయిదు వేయిలు మంజూరు అయ్యాయి.ఆ చెక్కును శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో అందచెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, వనం ఆంజనేయులు, ఎల్లారెడ్డి, సులోచన, అశోక్ చారి, శాంసుందర్ రావు పాల్గొన్నారు...

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

## మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త -శంకర్పల్లి:

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని మణికంఠ కాలనీ సాత పెద్ద లింగం పద్మావతి నివాసంలో మంగళవారం భగవద్గీత పారాయణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సదాశివపేట మల్లికార్జున్, నాగభూషణం ఆధ్వర్యంలో జరిగింది. పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వాణి ప్రకాష్, మిరియాల సుజాత, గాయత్రి, అరుణ, సౌజన్య, శ్రీలక్ష్మీ, మౌనిక పాల్గొన్నారు.

# శంకర్పల్లి నూతన మునిసిపల్ కమిషనర్గా జి. శ్రీనివాస్




టైమ్స్ ఆఫ్ వార్త -శంకర్పల్లి:

శంకర్పల్లి నూతన మునిసిపల్ కమిషనర్ గా జి. శ్రీనివాస్ మంగళవారం నియమితులయ్యారు. జి శ్రీనివాస్.. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయం నుండి బదిలీపై శంకర్పల్లి కి వచ్చారు. శంకర్పల్లి లో పనిచేసిన జ్ఞానేశ్వర్ రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ పిడి మెప్మా ఆఫీసర్ గా బదిలీపై వెళ్లారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

TIMES OF VARTHA (14-02-24)R_times of varha main (13-2).qxd 2/14/2024 6:03 AM Page 7



## 'ప్రభుత్వ బాలికల కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే'


టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన కళాశాల క్రీడా సాంస్కృతిక వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని వివిధ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో హెడ్మాస్టర్లైన ఈ ఏ వెంకటేశ్వర్లు ప్రభుత్వ బాలికల పాఠశాల, కోట కనకయ్య జెడ్పిహెచ్ఎస్ తాళ్లపూసపల్లి ,కళ్లెం వెంకటరెడ్డి జెడ్పిహెచ్ఎస్ అమనగల్, వెంకటేశ్వర్లు రామాస్ హై స్కూల్, పూజారి వీరయ్య జెడ్పిహెచ్ఎస్ ఈదుల పూసపల్లి ,ఎస్ వెంకటేశ్వర్లు జెడ్పీఎస్ఎస్ జమాండ్లపల్లి ,యాదగిరి జెడ్పీఎస్ఎస్ పెనుగొండ, సామ మల్లారెడ్డి జెడ్ పి ఎస్ ఎస్ కంబాలపల్లి, జిలకర శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్ ముడుపుగల్, సిరి నాయక్ ప్రభుత్వ బాలుర పాఠశాల, శ్రీధర్ జెడ్పిహెచ్ఎస్ శెనగపురం సోషల్ వెల్ఫేర్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ.. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అదృష్టవంతులని, కళాశాలలో మంచి సేవా భావం కలిగిన ప్రిన్సిపాల్, అధ్యపక బృందం పనిచేస్తున్నారని, మంచి పాఠ్యాంశాలు బోధిస్తున్నారని ,ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా శ్రద్ధ వహించి వారికి విద్యా పరంగా సేవ చేస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ కళాశాలను అభివృద్ధి చేశారని,చాలా ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో 350 మంది విద్యార్థులు పేద దళిత బహుజన శ్రామిక వర్గాల నుండి వచ్చిన విద్యార్థులు వివిధ హాస్టల్లో నుండి డే స్కాలర్ గా వచ్చి చదువుకుంటున్నారని, వారికి చక్కని విద్యను అందిస్తున్నామని, నిష్ణాతులైన అధ్యాపకుల బృందం కళాశాలలో పనిచేస్తున్నారని, అదేవిధంగా కళాశాలలో అనేక అవగాహన విద్యాపరమైన, సాంస్కృతిక క్రీడా పరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలలో రాష్ట్రస్థాయి మార్కులను పొందిన విద్యార్థులు ఉన్నారని, వారితోపాటు వెనుకబడిన విద్యార్థుల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. వివిధ పాఠశాల నుండి విచ్చేసిన హెడ్మాస్టర్లకు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి పాసైన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపాలని కోరగా స్పందించిన హెడ్ మాస్టర్లందరూ ముక్తకంఠంతో తప్పకుండా ప్రజా భాగస్వామ్య కళాశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్ లందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంఘం కార్యదర్శి నాని వీరేందర్, గంధపాలకుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్లి అశోక్ రిటైర్డ్ లెక్చరర్ ఏరే నారాయణ, డిఐఈఓ ఆఫీస్ సూపర్డెంట్ ఫక్రుద్దీన్ ,జీజేఎల్ఏ అధ్యక్షులు గుండమల్ల మధు, వివిధ లెక్చరర్ల సంఘాల అధ్యక్షులు రవీందర్ ,సుధాకర్, నాగిరెడ్డి, కళాశాలకు 20,000 చొప్పున వితరణ చేసిన మెంతుల శ్రీనివాస్, పొక్కుల శ్రీకళ, కళాశాల అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న దుప్పటి శ్రీనివాస్ ,బుర్ర గోవర్ధన్ పాల్గొన్నారు. కార్యక్రమానంతరం క్రీడలకు సంబంధించి బహుమతులను అందజేశారు. కళాశాలలో విద్యలో రాణిస్తున్న అన్ని గ్రూపులకు చెందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు..

## అక్రమంగా మొరం తవ్వకాలపై

## టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు.. ముగ్గురు అరెస్ట్..








టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు టాస్కోర్స్ అధికారులు దాడులు జరిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామ శివారులో అక్రమ మైనింగ్ జరుగుతుం దన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, సిఐ అంజయ్య,సిఐ అజయ్ బాబు తమ సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, వే బిల్లులు లేని 2జెసీబీలు, 3 మొరం టిప్పర్ లు సీజ్ చేసి ,ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ... అక్రమ మొరం తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణాపై ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనా కేసులు నమోదు చేస్తామన్నారు. అయితే కేవలం ఠాణాకలాన్ గ్రామ శివారులోని కాకుండా జాన్కంపేట్ , పోచారం,వడ్డేపల్లి, ఏఆర్పీ క్యాంప్ గ్రామ శివారుల్లో సైతం అక్రమ మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయని సంచారం ఉందని వాటిపై సైతం దాడులు చేస్తామని టాస్కోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు పేర్కొన్నారు.

## భగీరథ నీటి సంపుకు అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామ శివారులోని అబ్బయ్య దర్గావద్ద ఠానాకలాన్ గ్రామానికి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ట్యాంకుకు వున్న అక్రమ విద్యుత్ కనెక్షన్ ను ట్రాన్స్కో అధికారులు మంగళవారం తొలగించారు. ఈసంపు ట్యాంకుకు విద్యుత్‌శాఖ అనుమతి లేకుండా అక్రమంగా పంట పొలాల్లో నుంచి ఉచిత వ్యవసాయ విద్యుత్ ను వాడుకుంటున్నారని పేర్కొంటూ టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు మంగళవారం భగీరథ నీటి మోటర్ల కోసం ఇచ్చిన అక్రమ విద్యుత్ కనెక్షన్ ను తొలగించారు. ఎడపల్లి ట్రాన్స్ కో ఏఈ శివప్రసాద్ రెడ్డి,సిబ్బంది అక్కడికి వెళ్ళి కనెక్షన్ తొలగించి ప్యానెల్ బోర్డును విద్యుత్ కనెక్షన్ కోసం వేసిన కేబుల్ వైర్లను తొలగించి స్వాదీనం చేసుకున్నారు. అక్రమంగా వ్యవసాయ క్షేత్రంలో నుండి విద్యుత్ చౌర్యం చర్యకు పాల్పడ్డ వారిపై కేసునమోదు చేయనున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. అక్రమ కనెక్షన్ తీసుకొని విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ వారు ఎవరో గుర్తించి వారిపై కేసు నమోదు చేయనున్నట్టు ఆయన తెలిపారు. అక్రమంగా విద్యుత్ వాడుకున్న మిషన్ భగీరద అధికారులపై చేయాలా లేక ఉచిత విద్యుత్‌తో బోరు మోటారును నడిపించుకుంటూ బోరు మోటారు కనెక్షన్ నుండి మిషన్ భగీరద వాటర్ ట్యాంక్ సంపుకు కనెక్షన్ ఇచ్చిన రైతు పై కేసు నమోదు చేయాలా ? అనే అంశం ఉన్నతాధికారులతో చర్చించి వారిపై కేసు నమోదు చేస్తామని ట్రాన్స్ కో ఏఈ శివప్రసాద్ రెడ్డి తెలిపారు.



## ఐనవోలు మల్లన్న స్వామికి మాస సంక్రమణ ప్రత్యేక పూజలు

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో మంగళవారం మాస సంక్రమణ సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హెూమం, శ్రీ గొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామికి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, అర్చక, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చింతకాని ఎంపీడీవోగా రామయ్య



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

మండల అభివృద్ధి అధికారిగా రామయ్య, మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ బదిలీల్లో భాగంగా మండల అభివృద్ధి అధికారిగా ఉన్నతాధికారులు నియమించడంతో మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానికి అందుబాటులో ఉంటా, ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా

**మీ వెంటా ఉంటా మీ అడుగులో అడుగై నడుస్తా...**

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



అల్విన్ కాలనీలో డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ బస్తీలో పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యను ప్రజలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు,వారి పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా ప్రజలు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,మనెపల్లి సాంబశివరావు,శేషు,శిరీషా సత్తుర్,రవి,రఫిక్,కృష్ణ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు....

## బొడ్రాయి విగ్రహాలకు ఆడపడుచుల జలాభిషేకాలు

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ నగరం రంగసాయిపేటలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు సోమవారం రాత్రి ఎనిమిది గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేకం జరిగింది. రంగసాయిపేట తెలంగాణ కాలనీ, ఆదర్శనగర్, సాయి నగర్ కాలనీ, రుద్రమ నగర్ కాలనీ ప్రాంతం అంతా బొడ్రాయి ప్రతిష్టాపన సందడి, ఓం జెండాలు కొబ్బరి మట్టలతో, మామిడి తోరణాలతో, బంతిపూలతో వాడలల్లో అలంకరణ చేసుకొని పండుగ వాతావరణం నెలకొంది. ఎటు చూసినా ఎటు వెళ్లిన ఏ షాపుకెళ్లిన ఏ వీధిలో కెళ్ళిన చిన్ననాటి స్నేహితులు బంధువులు అందరూ కలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలు, బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా విదేశాల నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వారు బొడ్రాయి గ్రామ దేవతలకు జలాభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి రాగి బిందెలో నీళ్లను తీసుకొని, అక్క చెల్లెల్లు కుటుంబ సభ్యులు అందరూ కలిసి బొడ్రాయి గ్రామ దేవత భూలక్ష్మి, మహాలక్ష్మి ప్రతిష్టా వరకు జై భూలక్ష్మి, జై మహాలక్ష్మి అంటూ ఆడపడుచులు వీధుల నుండి నినాదాలు చేస్తూ వెళ్లి జలాభిషేకం చేశారు. నగర ప్రజలు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆడపడుచులు మొక్కుతూ జలాభిషేకం చేశారు. అనంతరం అందరూ బాగుండాలని ఆడపడుచులు అందరూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వై.ఎఫ్. ప్రతినిధులు, బొడ్రాయి కన్వీనర్లు కొల్లూరి యోగానంద్, గుండు పూర్ణచందర్, కెడల జనార్ధన్, వేలాదిమంది ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సంఘాన్ని కలిసిన టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయంలో మంగళవారం కేంద్ర సంఘ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి, టిఎన్జీవోస్ సంఘానికి మంచి పేరు తేవాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ సంఘం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర సంఘాన్ని కలిసిన వారిలో కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు దుర్గారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వంగ రవీందర్, రామక్రిష్ణ, కార్యవర్గ సభ్యులు రజినీకాంత్, మహమ్మద్ యూసుఫ్, చిరంజీవి తదితర ఉద్యోగులు ఉన్నారు.

TIMES OF VARTHA (14-02-24)R_times of varha main (13-2).qxd 2/14/2024 6:03 AM Page 8



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ల పంపిణీ..

### సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహన్

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పుల మండలం, కోలుకొండ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సేవాలాల్ విద్యార్థి సేన తరపున పరీక్ష ఫ్యాడ్ లు అందజేయడం జరిగింది. విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహన్ మాట్లాడుతూ శ్రీసద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి భారతదేశంలోని గిరిజనుల చేత భగవద్ ఈ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక క్రాంతి వీరుడు గా పూజించబడుతున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జన్మదినోత్సవాన్ని గత 23 సంవత్సరాలుగా యావత్ భారతదేశంలోనే గాక ప్రపంచ నలుమూలల నుండి వేలాది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రమైన సేవాఘడ్ ను దర్శించి పునీతులవుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

## అక్రమ ఇసుకను రవాణా అరికట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామం వాగు నుండి ప్రతిరోజు వందల టిప్పులుగా ఇసుకను డంపింగ్ చేసుకొని పక్క ఊరికి రాత్రి వేళల్లో పక్క ఊరిలోకి తరలించడం జరుగుతుంది కావున అట్టి ఇసుక రవాణాను అడ్డుకొని దేవరుప్పుల మండల ఎమ్మార్వో గారి అనుమతులతోనే ఇసుకను కొట్టించవలసిందిగా . ఊరిలో ఇసుక డంపింగ్ చేసిన దానిని సీజ్ చేయవలసిందిగా ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఓడపల్లి పుల్లయ్య. ఉపాధ్యక్షులు పులిపంపుల సురేష్. గ్రామ ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్. జిలకర కిషన్.నా రెడ్డి నర్సిరెడ్డి.అశోక్. చింత వెంకన్న .చింత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ఏడుకొండలును సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల నూతన ఎస్సైగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఏడు కొండలును బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తడకమళ్ళ రవికుమార్, బొంకూరి మధు, కొండగడుపుల శ్రీకాంత్, కొండగడుపుల వెంకటేష్, కండె అంజయ్య, తడకమళ్ల మల్లికార్జున్, కాసార్ల రాజశేఖర్, బొంకూరి సాయి, తడకమళ్ల మధు, ఏపూరి మహేష్, కడియం గోపి, గడ్డం నితిన్, కొండగడుపుల నాగరాజు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మాలిపురం నివాసి మృతి

టైమ్స్ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ శుభమస్తు షాపింగ్ మాల్ ఎదురుగా ఎర్టిగా కారు ఢీకొని మాలిపురం గ్రామానికి చెందిన జోగు ప్రసాద్ వయసు 39 సంవత్సరాలు స్థానిక బీసీ హాస్టల్ లో వర్కర్ గా పనిచేయుచున్నాడు. ప్రతిరోజు లాగానే కూరగాయలకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో యాక్సిడెంట్ ు గురయ్యారు. తలకు హెల్మెట్ లేకపోవడంతో అక్కడిక క్కడే మృతి చెందాడు వెంటనే స్థానిక ఎస్సై తన సిబ్బందితోపాటు సంఘటనస్థలానికి వెళ్లి పంచనామ చేసి తుంగతుర్తి ఏరియా హాస్పటల్ కు డెడ్ బాడీని తరలించారు. పూర్తి ఇంకా పూర్తి వివరాలు తేయాల్సింది.

## సీఎంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణలో కాంగ్రెస్ అధికారం అధిష్ఠించిన నాటి నుంచి అనేక మంది బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్నారు. అదే తరుణంలో మరో బీఆర్ఎస్ నాయకురాలు కూడా అదే బాట పట్టారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. గత కొంత కాలం గా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న శ్రీలత.. లోక్‌సభ ఎన్నిక ల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ నుంచి లోక్ సభ టికెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికి.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ తెలంగాణలో అధికారం కోల్పోయినప్ప టినుంచి ఆ పార్టీ నాయకుల్లో అనేక మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఆశక్తి చూపుతున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురు రేవంత్ రెడ్డిని కలవడంపై పెద చర్చే జరిగింది. అయితే, తమ నియోజకవర్గల్లో అభివృద్ధిపై నిధులు మంజూరు చేయాలని కోరేందుకే సీఎంను కాలిశాము తప్ప పార్టీ మారే ఉద్దేశం లేదని వారు చెప్పుకోచ్చారు.

# దేశ వ్యాప్త గ్రామీణ బంద్ కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వర్ధన్నపేట ఎఫ్సిఐ గోదాంలో కార్మికులచే సంయుక్త మోర్చా, కిసాన్ మోర్చా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.కే.యం. నాయకులు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి రవిలు మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పొరేట్ల పరం చేసిందని, గతపది సంవత్సరాల కాలంలో ఈ సంస్థల 100% వాటాలను తెగ నమ్మిందని, ఎన్ఎపి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరణ కొనసాగిస్తున్నదని అన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నదని తీవ్రంగా విమర్శించారు. మోడీ చేసిన రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు పోరాడితే వాటిని ఉపసంహరించుకుంటామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇవే చట్టాలను మరో రూపం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. రైతాంగ ఉద్యమ విరమణ సమయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను బుట్ట దాఖలు చేసింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయలేదు. కనీసం మద్దతు ధర హక్కుచట్టం, రుణ విమోచన చట్టం చేయలేదనీ అన్నారు. దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమై, ప్రజల్లో మతోన్మాద విధానాలతో విభజన చేస్తూ మత ఘర్షణలను రెచ్చగొడుతున్నదన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ, తన మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలుచేయుటకు కేంద్రం పూనుకున్నది. మోడీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగు బందు, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైదంపాని ఆరోగ్యం, జలగం సునీల్, భుజంగం బిక్షపతి, రామకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం చలో నల్గొండ

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



కృష్ణా నదీ జలాల పై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న చలో నల్గొండ భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్ లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని భావిస్తూ.. కేఆర్ఎంబీకి సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి రైతాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చలో నల్గొండ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్,కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, కుంభం నాగరాజు, కోశాధికారి నర్సింగ వెంకన్న, బొమ్మరబోయిన రామ్మూర్తి, నాగరాజు, రాజు, పెద్ది శ్రీను, చెనగాని యాగానందం, నర్సింగ వెంకన్న, వెంకన్న, మహేష్, సైదులు, వీరేశ్, సోమయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## 16న గ్రామీణ బందు పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయండి

### ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు




టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

16న గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయుటకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది.ఈ.సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి వచ్చిన పది సంవత్సరాలలో రైతులు,కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి రకరకాల వేషాలు మోడీ వేస్తున్నాడన్నాడు. గతంలో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. రైతులకు మద్దతు ధరల చట్టం అమలుకు పూనుకోలేదని, రైతులపై పెట్టినఅక్రమ కేసులు ఎత్తివే లేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారం 50 శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎరువులపై సబ్సిడీలను తగ్గిస్తే ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతు మరింత అప్పుల్లో కూరుకుపోతారన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు . ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మయ్య, బొడ్డు శంకర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి ఐ ఎఫ్ టు యు ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, వి. నరసింహారావు, పి. డి. ఎస్. యు జిల్లా అధ్యక్షుడు పి కిరణ్,బి ఓ సి జిల్లా కార్యదర్శి డి మధు.పి. డి. ఎస్. యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,అరుణోదయ నాయకుడు గండు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఫలించిన ఎమ్మెల్సీ కవిత చొరవ

### అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గిన కౌన్సిలర్లు



జగిత్యాల,ఫిబ్రవరి13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జగిత్యాల కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. వైస్ చైర్మన్‌పై కౌన్సిలర్లు అవి శ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ నేతృత్వంలో కౌన్సిలర్లు ఎమ్మెల్సీ కవితతో కీలక మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ అందరికీ అవకాశాలు ఇచ్చిందని, భవిష్యత్తులోనూ సమానావకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు.అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై గట్టిగా పోరాటం చేయాల్సిన ఈ తరుణంలో అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాబట్టి అవిశ్వాస తీర్మానంపై పునరాలోచన చేయాలని సూచించారు. దాంతో ఎమ్మెల్సీ కవిత సూచన మేరకు అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గాలని కౌన్సిలర్లు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం అవిశ్వాస తీర్మానంపై జరగబోయే ఓటింగ్‌లో పాల్గొనబోమని కౌన్సిలర్లు ప్రకటించారు.

## సమ్మక్క-సారక్క జాతరకు పోటెత్తిన భక్తులు

### బంగారాన్ని తలపిస్తున్న బెల్లం ధరలు

హైదరాబాద్,ఫిబ్రవరి13 : సమ్మక్క సారక్క అనగానే బెల్లం(బంగారం) గుర్తుకు వస్తుంది. ప్రతి రెండేళ్ళకి ఒకసారి జరిగే ఈ వేడుకను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటారు. బెల్లాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోరికలు తీరిన తరువాత నిలువెత్తు బంగారం సమర్పించడం అనవాయితీగా వస్తోంది. జాతర కంటే ముందే ఇరవై రోజులనుండి అమ్మవారికి బెల్లాన్ని సమర్పిస్తుంటారు. ఎప్పుడూ అందుబాటులో ఉండే బెల్లం ధర ఇప్పుడు పెరుగుతు వస్తుంది. మొన్నటి వరకు కిలో రూ.30 ఉండగా ఇప్పుడు రూ. 60కి చేరుకుంది. బెల్లం ధరలు మరింత పెరిగుతుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మేడారంతో పాటు అనుబంధ జాతరలకి వెళ్తుంటారు. ముందుగా ఇంటి వద్ద అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఆ తరువాత ఇంటి వద్దనే లేదంటే జాతరల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. ఈ విధంగా సమర్పించిన బంగారాన్ని భక్తులకి పంపిణి చేస్తారు. చాలా మంది భక్తులు నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు. అయితే ఇదే సమయంలో బెల్లపు ధరలు పెరుగుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 80 ప్రాంతాలలో అనుబంధ జాతరలు జరుగుతుంటాయి. ఈ జాతరలో ఉండే బెల్లం షాపులతో పాటు ఇతర ప్రాంతాల వద్ద భక్తులు బారులు తీరుతున్నారు. ఒకేసారి కిలోకు రూ. 30 వరకు ధర పెరిగింది. భక్తులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చెయడంతో కొంత మంది వ్యాపారస్తులు నాణ్యత లోపించిన బంగారం కుడా భక్తులకి అందిస్తున్నారు. హెూల్ సెల్?గా కాస్తా తక్కువగా ఉన్నప్పటికీ రిటేల్?లో మాత్రం అధిక ధరకి అమ్ముతున్నారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా సమ్మక్క సారక్కని భక్తి భావంతో పూజిస్తారు. అమ్మవారి పూజ కోసం బెల్లాన్ని ప్రసాదంగా సమర్పిస్తారు. బెల్లం అని అనకుండా బంగారం అని పిలుస్తారు. మరో పది రోజుల పాటు జరగనున్న జాతర కోసం ఇంకా ఎక్కువగానే బెల్లాన్ని వినియోగిస్తారు. దీంతో ఈ ముడు, నాలుగు రోజులలో బెల్లం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. అయితే భక్తులు ఇవన్నీ లెక్క జేయకుండా నిలువెత్తు బంగారాన్ని సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.

## తెలంగాణలో బదిలీల పర్వం

అలాగే ఎక్సైజ్ శాఖలోనూ భారీగా బదిలీలు జరిగాయి.మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈసీ మార్గదర్శకాలతో ప్రభుత్వం 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు స్థాన చలనం కల్పించింది. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ సర్కార్ 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది.రానున్న రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారులకు స్థానచలనం జరిగే అవకాశాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఎన్నికల విధులకు అనుబంధంగా ఉండే శాఖల్లోకి అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీల ప్రక్రియను మరింత వేగవంతం చేశారు.

## తెలంగాణలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్‌ల బదిలీ




ఉట్నూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చేతన్ బాజ్‌పాయ్‌ను తదుపరి పోస్టింగ్‌కు సాధారణ పరిపాలన శాఖను రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఇక, రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీగా మల్టీజోన్-2 ఐజీగా ఉన్న డా.తరుణ్‌జోషి నియమితులయ్యారు.రాచకొండ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుదీర్‌బాబును మల్టీజోన్ -2 ఐజీగా నియమించారు. మల్టీజోన్-1 ఐజీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066

## భట్టి సోదరుడు మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన సోద రుడు మల్లు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరా బాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హెూమియో ఎండీ చదివిన మల్లు వెంకటేశ్వర్లు.. ఆయుష్ శాఖలో ప్రొఫెసర్ గా, అడిషినల్ డైరెక్టర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. వైరా 1వ వార్డులో ఉన్న తన నివాసంలోనే హెూమియో ఆస్పత్రిని నిర్వహిస్తూ.. ప్రజలకు వైద్యం అందిస్తూ వచ్చారు. మల్లు వెంకటేశ్వర్లుకు హెూమియో వైద్యంలో మంచి పేరుంది. అతని వద్ద వైద్యం చేయించుకునేందుకు రాష్ట్రంలో మిగతా ప్రాంతాల నుంచీ రోగులు వచ్చేవారు.మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం.. మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇటీవల హైదరా బాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే మూడు రోజుల క్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. కాలేయ సమస్య, గుండెపోటు కారణంగా ఆయన మంగళవారం ఉదయం కన్నుమూశారు. సాయంత్రం 5 గంటలకు స్వగ్రామమైన లక్ష్మీపురంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా.. భట్టి మరో సోదరుడైన మల్లురవి కాంగ్రెస్ పార్టీలోనే ఉండి.. ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ తీర్మానం

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఈ షరతులకు అంగీకరించకుండా కృష్ణా ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. 'కృష్ణా నది దక్షిణ తెలంగాణా ప్రాంతాలకు నీటిపారుదల, తాగునీటి అవసరాలకు జీవనాధారం. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 811 టిఎంసిల నీటిని కేటాయించారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా గణనీయమైన నీటిపారుదల సామర్థ్యాన్ని సృష్టించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణా బేసిన్ అవసరాలపై తగిన శ్రద్ధ చూపకపోవడంతో అప్పటి ప్రభుత్వం తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిల నీటి భాగస్వామ్యానికి రెండు రాష్ట్రాల మధ్య తీవ్ర అన్యాయమైన నిష్పత్తికి అంగీకరించింది. ఎపి పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా, రెండు రాష్ట్రాల మధ్య నీటి భాగస్వామ్యాన్ని నియంత్రించడానికి కెఆర్ఎంబి సృష్టించబడింది. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఉమ్మడి ప్రాజెక్టులు అంటే శ్రీశైలం డ్యాం, నాగార్జునసాగర్ డ్యామ్‌లను కెఆర్ఎంబి నియంత్రణకు అప్పగించాలని కూడా అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించింది' అంటూ తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం అసెంబ్లీలో తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించేందుకు మీరే అంగీకారం తెలిపారని మంత్రి ఉత్తమ్, బిఆర్ఎస్ సభ్యులు హరీష్‌రావు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి కల్పించుకొని, దొంగలకు సద్ది మోసే విధానం మంచిది కాదని బిఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సభలో కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే విపక్షనేత కెసిఆర్ ఫామ్ హౌస్‌లో పడుకుంటారా? ఆయన నిబద్ధత ఇదేనా? అని ప్రశ్నించారు. తీర్మానానికి అనుకూలమా.. వ్యతిరే కమా..అనేది స్పష్టం చేయాలని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీని కోరారు. హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన నల్గొండ సభ వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తీర్మానం పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ప్రాజెక్టులను కెఆర్ఎంబికు అప్పగించిందని విమర్శించారు. కృష్ణా జలాల వినియోగంపై మంత్రి ఉత్తమ్ అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరిగేలా గత సిఎం కెసిఆర్ వ్యవహరించారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్లను అపెక్స్ సమావేశంలో అడ్డుకునే అవకాశం ఉన్నా ఆ సమావేశానికి ఆయన ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదని విమర్శించారు. పోతిరెడ్డిపాడు నుంచి నీటిని అక్రమంగా తరలించుకుపోతున్నా అడ్డు చెప్పలేదన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో జరిగిన జలదోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులను ఒత్తిడికి గురిచేసి తాము చెప్పినట్లే చేయాలని గత ప్రభుత్వం వారితో తప్పులు చేయించిందని దుయ్యబట్టారు. అధికారుల్లో బిఆర్ఎస్ ఏజెంట్లు చాలామంది ఉన్నారని, వారిపై త్వరలో చర్యలు ఉంటాయని అన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ చంద్రబాబు రెండోసారి సిఎం కాకూడదని కెసిఆర్ భావించారన్నారు. జగన్‌కు రాజకీయంగా లబ్ది చేకూర్చాలనే ప్రాజెక్టుల విషయంలో మెతకవైఖరి ప్రదర్శించారని విమర్శించారు.

## విజిలెన్స్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు!!

(మొదటిపేజీ తరువాయి)

గులాబీ సర్కార్. ఇంజనీర్ ఇన్ ఛార్జ్ ఇచ్చిన నోటీసును కూడా పట్టించుకోకుండా రూ. 159 కోట్ల సెక్యూరిటీస్ కూడా విడుదల చేసింది.ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతుల విషయంలో కూడా భారీగా లోపాలు ఉన్నట్టు తేల్చింది విజిలెన్స్. అసలు అనేక నిర్మాణాలకు ఉన్నతాధికారుల అనుమతే లేనట్టు తేల్చింది. 2019 జూన్ 19న బ్యారేజ్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ ఏ ఏజెన్సీ గానీ, నీటిపారుదల శాఖ గాని ఎలాంటి తనిఖీలు, పరిశీలనలు చేయలేదని మొత్తం మేడిగడ్డ బ్యారేజ్ నిర్వహణ అస్తవ్యస్థంగా ఉందని తెలిపింది. ప్రతి వర్షాకాలం తర్వాత మేడిగడ్డ బ్యారేజ్ యాప్రాన్ ప్రాంతాన్ని మెయింటెనెన్స్ చేయాలి. కానీ అలా జరగలేదు. నిబంధనల ప్రకారం బ్యారేజ్ లో నీటి నిల్వల పెంపు, తగ్గుదల స్థాయిలను సరిగా మెయింటైన్ చేయలేదు. అసలు బ్యారేజ్ నిర్మించిన కాంట్రాక్టర్ నిర్మాణ పనుల మొత్తాన్ని పూర్తిచేయనే లేదని తేల్చింది విజిలెన్స్.మరో సంచలన విషయాన్ని బయటపెట్టింది విజిలెన్స్ రిపోర్ట్. లీకైన 6, 7, 8 పిల్లర్లను అస్సలు కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టి నిర్మిం చలేదు. ఆ పిల్లర్లను సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్మించింది. ఈ వ్యవహారంపై పూర్తి ఆధారాలను విజిలెన్స్ సేకరించింది. మరో వైపు 3-డీ నమూనాల అధ్యయనాల ప్రకారం బ్యారేజ్ ఎగువ దిగువన వరద ప్రవాహాన్ని తగ్గించే పనులు చేపట్టనట్టు కూడా గుర్తించింది. ప్రాజెక్టులో ఏవైనా లోపాలున్నా.. నిర్మాణంలో అవకతవకలున్నా.. సరిచేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థదే. కానీ ప్రాజెక్ట్ కుంగిన తర్వాత అలా జరిగే అవకాశం లేకుండా పోయింది. ఎందుకంటే 2021లో కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ముందే డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2020 నవంబర్ 11 నుంచి మొదలవుతుందంటూ ఇంజినీర్ ఇన్ చీఫ్ లేఖ విడుదల చేశారు. వాస్తవానికి బ్యారేజ్ పూర్తిగా నిర్మించి.. రెండేళ్లు పూర్తయిన తర్వాత అంతా బాగుంది అనుకుంటేనే ఈ లయబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వాలి. కానీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నిర్మాణం పూర్తికాకుండానే ఈ సర్టిఫికెట్ ఇచ్చేశారు. అంతేకాదు సంస్థ సమర్పించిన బ్యాంక్ గ్యారంటీల తిరిగి చెల్లింపుకు అధికారులు అనుమతినిచ్చేశారు. దీంతో ఇప్పుడీ భారం మొత్తం ప్రజలపై పడనుంది. దీనిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సిఫార్స్ చేసింది విజిలెన్స్. బ్యారేజ్ కుంగుబాటుకు గల కారణాలు కోసం ప్రాజెక్టు డిజైన్స్ అండ్ డ్రాయింగ్స్ పరిశీలించాలని విజిలెన్స్ రిపోర్ట్ అభిప్రాయం వ్యక్తం చేసింది. వాటితోపాటు జియోలాజిక్ ఇన్వెస్టిగేషన్ తో బ్యారేజ్ లోని అన్ని కాంపోనెన్లు డిజైన్ ప్రకారమే ఉన్నాయా? ఒక దానికొకటి అనుసంధానమై పటిష్టంగా ఉన్నాయా? అన్న విషయాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటిని ఏర్పాటు చేయాలని విజిలెన్స్ నివేదిక ప్రభుత్వనికి సిఫార్స్ చేసింది.

## శివరాత్రికి వేయిస్తంభాల గుడి కల్యాణమండపం రెడీ

వరంగల్,ఫిబ్రవరి13: హనుమకొండ లోని చారిత్రక వేయిస్తంభాల గుడి ఆవ రణలో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులు దాదాపు కొలిక్కి వచ్చాయి. వచ్చే శివరాత్రి నాటికి మండపాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమా చారం. 2005లో ప్రాచీన కల్యాణ మండపాన్ని తొలగించి పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధుల విడుదలలో జాప్యం, స్థపతితో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఏళ్ల తరబడి పనులు కొనసా గాయి. రెండేళ్ల కిందట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండపాన్ని సందర్శించి తగినన్ని నిధుల విడుదలకు ఆదేశాలివ్వడంతో పనుల్లో వేగం పెరిగింది. వేయిస్తంభాల గుడికి, మండపానికి మధ్యనున్న భారీ రాతిగోడను తాజాగా కూల్చివేసి.. ఈ రెండింటినీ అనుసంధానించారు. కాకతీయుల కాలంలో శాండ్‌బాక్స్ పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కట్టడాన్ని మళ్లీ అదే రీతిలో పునర్నిర్మించారు.

# మేడిగడ్డ నిర్మాణంలో ఎన్నో లోపాలున్నాయి

మేడిగడ్డ బ్యారేజ్ ను కళ్లారా చూశాకే.. నివేదికపై చర్చిస్తామన్నారు. కేసీఆర్ కూడా మేడిగడ్డకు రావాలని.. ఆయన కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్ ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. హరీష్ రావు కూడా మేడిగడ్డకు రావాలని కోరుతున్నామన్నారు.రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మేడిగడ్డలో అసలేం జరిగిందో ప్రజలకు నిజాలు తెలియాలన్నారు. డ్యామ్ డిజైన్ లో చాలా తప్పులున్నాయి. కాంగ్రెస్ హయాంలో కట్టిన పలు ప్రాజెక్టులు ఇప్పటికీ దృఢంగా ఉన్నాయని, ఇటీవల కట్టిన ప్రాజెక్టులు ఎందుకు కుంగిపోతున్నాయని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని, అలాంటి ప్రాజెక్టులను సరిగ్గా నిర్మించనిపక్షంలో నష్టపోయేది మనమేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఖజానా డబ్బు చాలా వృథా అయిందని, ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులను నిర్మించి.. అభివృద్ధి చేశామని ప్రజల్ని మోసం చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని పెద్దలు చెప్పారని సీఎం రేవంత్‌రెడ్డితెలిపారు. దేవాలయాలు ఎంత పవిత్రమైనవో.. రైతులకు ప్రాజెక్టులూ అంతేనని చెప్పారు. ఐదో రోజు అసెంబ్లీ సమావేశాల్లో స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు."తెలంగాణకు ప్రధానంగా తాగు, సాగునీటి కోసం రెండు వనరులున్నాయి. అవి కృష్ణా, గోదావరి జలాలు. కృష్ణా జలాలపై ఇప్పటికే కొంత మేర శాసనసభలో చర్చించాం. వాస్తవాలను రాష్ట్ర ప్రజలకు వివరించగలిగాం. ఇక రెండోది గోదావరి జలాలు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలని గతంలో పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. రూ.38,500 కోట్ల అంచనాతో 2008లో టెండర్ల ప్రక్రియ చేపట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యే నాటికే వేల కోట్ల రూపాయల విలువైన పనులు జరిగాయి.భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల రీడిజైన్ అనే బ్రహ్మపదార్థాన్ని కనిపెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టులో మార్పులు చేర్పులు చేసి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల.. ఇలా బ్యారేజీలు కట్టుకుంటూపోయారు. చివరకు రూ.38,500 కోట్ల అంచనాతో ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రూ.1.47 లక్షల కోట్లకు పెంచారు. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. అంచనాలు ఎలా పెంచారు? రీడిజైనింగ్ ఎలా చేశారు? అందులో సాంకేతికపరమైన అంశాలు ఏమున్నాయి? రీడిజైనింగ్‌కు సంబంధించి నిపుణులు ఇచ్చిన డీపీఆర్ ఎక్కడ?ఆ తర్వాత జరిగిన నిర్మాణం, నిర్వహణ.. ఇవన్నీ ఇప్పటికీ ప్రశ్నల్లాగే మిగిలాయి.మేడిగడ్డ బ్యారేజీ కింద ఇసుక కదలడం వల్లే కుంగిపోయిందని గత ప్రభుత్వంలో నేతలు అన్నారు. రూ.వేల కోట్లు ఖర్చు చేశారు. ఇంత జరిగితే.. బ్యారేజీ వద్దకు ఎవరూ వెళ్లకుండా.. చూడనీయకుండా పోలీసు పహారా పెట్టారు. భారత్-పాక్ సరిహద్దు వద్ద కూడా ఆ స్థాయిలో సెక్యూరిటీ ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఫిర్యాదులు అందడంతో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ప్రాజెక్టు పరిస్థితి ఏంటనే వివరాలతో కూడిన నివేదికను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చింది. చివరకు ఆ నివేదికనూ గత ప్రభుత్వం తప్పుబట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మేడిగడ్డ వద్ద జరుగుతున్న పరిస్థితుల నేపథ్యంలో కొంతమంది అధికారులు కార్యాలయాల నుంచి ఫైళ్లు మాయం చేశారని పెద్ద ఎత్తున టీవీలు, పత్రికల్లో వచ్చింది. దీంతో తక్షణమే మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించాం. విజిలెన్స్ కమిటీ ప్రాథమికంగా ఓ నివేదిక ఇచ్చింది. బ్యారేజీ నిర్మాణంలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహణలో నిర్లక్ష్యం సహా అనేక విషయాలను అందులో ప్రస్తావించింది.ఇప్పటికీ బ్యారేజీ వద్ద ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. కొంతమంది సీనియర్లు ఉన్నప్పటికీ వారికి పూర్తి అవగాహన ఉందో లేదో తెలియదు. అందుకే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరినీ బ్యారేజీ సందర్శనకు రావాలని కోరాం.

## స్థిరమైన అభివృద్ధికి ముఫ్త్ బిజ్లీ యోజన తోడ్పాటు

### 'సూర్య ఘర్'పథకాన్ని ప్రారంభించిన మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(ఆర్ఎన్ఎ): సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే.దాని అమలుదిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీస్వయంగా ప్రకటన చేశారు. ఇందుకోసం సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.క్షేత్రస్థాయిలో ఈ పథకానికి ప్రచారం తీసుకొచ్చేందుకు.. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. వారు తమ పరిధిలో ఈ రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ప్రోత్సహించాలని సూచించారు. ఈ పథకంతో విద్యుత్ బిల్లులు తక్కువ రావడంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. "సౌరశక్తిని, స్థిరమైన అభివృద్ధిని మరింత విస్తృతం చేద్దాం. గృహ వినియోగదారులు, ముఖ్యంగా యువత ఈ 'సూర్య ఘర్' పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నా. ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు" అని మోదీ వెల్లడించారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన రైతులు

### రైతులపై బాష్పవాయువు ప్రయోగం

### రాజధాని సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్‌జామ్


న్యూఢిల్లీ,ఫిబ్రవరి13 : తమ డిమాండ్లను నెరవేర్చుకునే లక్ష్యంతో మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా అన్నదాతలు కదిలారు. ఈ ఉదయం పంజాబ్, హరియాణా నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో నగరానికి బయల్దేరారు. ఈ క్రమంలో కొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన నిఘా నివేదిక ప్రకారం.. ఒక్క పంజాబ్నుంచే వందల సంఖ్యలో ట్రాక్టర్లు, వాహనాలు బయల్దేరతాయని, వాటిలో అన్నదాతలు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర సామగ్రిని తీసుకువస్తారని తెలిపింది. కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసులు తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. 'సుత్తి, రాళ్లను పగలకొట్టే పరికరాలతో సహా కావాల్సినవన్నీ మా ట్రాలీల్లో ఉన్నాయి. ఆరు నెలలకు సరిపడా రేషన్, డీజిల్‌తో మేం మా ప్రాంతాల నుంచి బయలుదేరాం' అని ఓ రైతు మీడియాకు వెల్లడించారు. ఆయన రెండు ట్రాలీల్లో సామగ్రిని తీసుకొని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నుంచి దేశ రాజధానికి వస్తున్నారు. తమ యాత్రను భగ్నం చేసేందుకు ట్రాక్టర్లకు డీజిల్ దొరక్కుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు.2020-21లో ఉద్యమించిన రైతులు పలువురు ప్రస్తుత ఆందోళనలో పాల్గొంటున్నారు. అప్పట్లో వారు కొన్ని నెలల పాటు ఢిల్లీలో చలిని లెక్క చేయకుండా నిరసన చేపట్టారు. హామీ ఇచ్చినట్టుగా కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చలేదని, ఇప్పుడు వాటిని సాధించుకున్నాకే తిరిగి వెనక్కివెళతామని వారు స్పష్టంచేశారు. కాగా రైతులు తలపెట్టిన మెగా మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణా మధ్య ఉన్న శంభు సరిహద్దు వద్దకు భారీ సంఖ్యలో వచ్చిన రైతులపై పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. ఢిల్లీ దిశగా కదులుతున్న వారిని అడ్డుకునేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దీంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. బాష్పవాయువు ప్రయోగంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే బలగాలు డ్రోన్లతో స్మోక్ బాంబ్స్‌ను జారవిడిచారు. దీంతో నిరసనకారులు, మీడియా ప్రతినిధులు పరుగులుపెట్టినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులు వారి ప్రణాళిక ప్రకారం 'ఢిల్లీ చలో' మార్చ్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలోనే పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను వారు బద్దలుకొట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఉదయం 10 గంటలకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ కి బయల్దేరారు. అటు సంగ్రూర్ నుంచి మరో బృందం కూడా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. ఈ సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ శర్వణ్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ.. "మేం బారికేడ్లను బద్దలుకొట్టాలనుకోవడం లేదు. చర్చలతోనే మా సమస్యను పరిష్కరించుకోవాలని భావిస్తున్నాం. కానీ, వారు (కేంద్రం) మాకు ఏ విధంగా సాయం చేయట్లేదు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ర్యాలీ మొదలుపెట్టాం. రోడ్లను బ్లాక్ చేస్తామని మేం చెప్పలేదు. ప్రభుత్వమే అలా చేస్తోంది. పంజాబ్, హరియాణా సరిహద్దులు అంతర్జాతీయ సరిహద్దుల్లా కన్పిస్తున్నాయి" అని అన్నారు. రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగర సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. రహదారులపై బహుళ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. పలు చోట్ల కాంక్రీట్ బ్లాక్స్, ఇనుప కంచెలు, మేకులను అడ్డుగా పెట్టారు. ఢిల్లీ అంతటా నెల రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా పార్లమెంట్ సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను మూసివేశారు.సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. గాజీపూర్, చిల్లా సరిహద్దుల్లోని హైవేలపై కిలోమీటర్ల మేర వాహనాలు బారులుతీరాయి. ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. కిలోమీటరు దూరానికే గంటకు పైగా సమయం పడుతుండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు, అన్నదాతల ఆందోళనను అడ్డుకునేందుకు కేంద్రం పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రైతులను నిర్బంధించేందుకు వీలుగా ఢిల్లీలోని బావనా ప్రాంతంలో తాత్కాలిక జైలుగా ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. దీన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చారు. రైతన్నలను జైల్లో పెట్టడం సరికాదన్నారు. ఈ ఆందోళనపై కేంద్రం, రైతుల మధ్య సోమవారం అర్ధరాత్రి వరకు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాల్సిందేనని రైతు నాయకులు చేసిన డిమాండ్‌పై ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో రైతులు ఆందోళన ప్రారంభించారు. ఇదిలా ఉంటే..'ఢిల్లీ చలో' ఆందోళన ఎలా చేపట్టాలన్న దానిపై రైతు సంఘాలు రిహార్సల్ నిర్వహించాయని, కొందరు రైతులు ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా సహా పలువురు భాజపా సీనియర్ నేతల ఇళ్ల ముందు నిరసన చేపట్టే అవకాశాలున్నాయని ఆ నిఘా నివేదిక పేర్కొన్న సంగతి తెలిసిందే.

## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం తమపై ఉంది

హైదరాబాద్,ఫిబ్రవరి13 : తెలంగాణ నదీ జలాలపైన కేంద్రం పెత్తనానికి దా సోహమన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ చలో నల్లగొండ సభకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్ర మంలో కేటీఆర్ తో పాటు సహచర ఎమ్మెల్యేలందరూ బహిరంగ సభకు ప్రత్యేక బస్సులో తరలారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాకుండా.. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవ న్ నుంచి నల్లగొండ సభకు వెళ్లే క్రమంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి మీడియా సమా వేశం నిర్వహించారు. తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనాన్ని గత పది సంవత్సరా లుగా అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం రెండు నెలల్లోనే కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని తెలిపారు.తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేసే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ గళం ఎత్తిందని పేర్కొన్నారు. నది జలాల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు నల్గొండ జిల్లాలో బహిరంగ సభ నిర్వహిస్తు న్నామన్నారు. బీఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ భయపడిందని, మంగ ళవారం జరిగిన అసెంబ్లీలో తమపై అబద్దాలు ప్రచారం చేసిందన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై మెడికో ఆత్మహత్య

### కారులో ఆత్మహత్య చేసుకున్న పీజీ వైద్య విద్యార్థి



హైదరాబాద్,ఫిబ్రవరి13 : కుటుంబాల్లో మన స్పర్ధలతో కొందరు, అనారోగ్యం, పేదరికం, అప్పులబాధతో మరికొందరు, నిరుద్యోగం, పరీక్షల్లో ఫెయిల్.. ప్రేమలో విఫలం. ఇష్టం లేని పెళ్లితో ఇంకొందరు.. వరకట్న వేధింపులు,.అవమానం, డిప్రెషన్ ఇలా కారణాలు ఏవైతేనేం. క్షణికావేశంలో తిరిగి రాని లోకాలకు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. తాజాగా పీజీ వైద్య విద్యార్థిని లక్ష్మీ రచనారెడ్డి(25) ఔటర్ రింగ్‌రోడ్డుపై కారులో ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకోవడం వల్లే ఆమె మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం కాలనీలో నివాసముండే 26ఏళ్ల డాక్టర్ లక్ష్మీరచనారెడ్డి అనే మహిళ.. బాచుపల్లి మమత వైద్య కళాశాలలో పీజీ గైనకాలజీ ఇంటర్న్‌షిప్ చేస్తోంది. ఆమె తండ్రి మోతె ప్రకాష్‌రెడ్డి వ్యాపారి. రోజూ ఆమె కాలేజీకి కారులో వెళ్లి వచ్చేది. సోమవారం ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన రచనా ఔటర్ రింగ్‌రోడ్డుపై కారు పక్కకి నిలిపి.. డ్రైవింగ్ సీట్లోనే ఇంజక్షన్ తీసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కిష్టారెడ్డిపేట గ్రామ శివారులోని ఔటర్‌రింగ్ రోడ్డుపై కారులో ఓ యువతి అపస్మారక స్థితిలో ఉందని అమీన్‌పూర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న లక్ష్మీరచనారెడ్డిని ఆమె చదువుకుంటున్న మమత ఆస్పత్రికే తరలించారు. ఆమె ప్రాణాలుకాపాడేందుకు డాక్టర్లు ప్రయత్నిం చినప్పటికీఫలితం లేకుండా పోయింది. సోమవారం సాయంత్రం 4 గంటల సమ యంలో మృతి చెందింది. ప్రాణాంతక ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది. పోస్టుమార్టంనిమిత్తంమృతదేహాన్ని పటాన్చెరు ఏరియా ఆసుపత్రికి తరలి ంచి.. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసు కునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు న్నారు. రచనారెడ్డి అపస్మారక స్థితిలో ఉన్నపుడు కారులో డ్రైవర్ సీటులో సీటుబెల్ట్ పెట్టుకుని ఉందని, చేతికి కాన్యులా ఉం డటంతో పాయిజన్ తీసుకుని ఉంటుందని భావిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066